www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 17 ఏప్రిల్ 2024 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

మైదుకూరు పట్టణంలో ట్యాంకర్ వద్ద క్యూకట్టిన ప్రజలు

చాపాడు : పంటపొలాల నుంచి నీళ్లు తెచ్చుకుంటున్న భద్రపల్లె ఎస్‌సి కాలనీ వాసులు

గొంతెండుతోంది..!

కడప, అన్నమయ్య జిల్లాల్లో దాహార్తి దావానలంగా విస్తరిస్తోంది. కడప కార్పొరేషన్ ఐదు రోజులకు, అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో ఎనిమిది రోజులకు ఒకసారి తాగునీటిని సరఫరా చేస్తుండడం దాహార్తి తీవ్రతకు అద్దం పడుతోంది. కడప జిల్లాలోని ఆరు, అన్నమయ్య జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో పులివెందుల, ప్రొద్దుటూరు మినహా మిగిలిన మున్సిపాలిటీల్లో తాగునీటి ఎద్దడి ప్రమాద ఘంటికల్ని మోగిస్తోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో కడప జిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ యంత్రాంగం ఏప్రిల్ నుంచి జూన్ నాటికి జిల్లాలోని 264 హ్యాబిటేషన్లలో ట్రాన్స్‌పోర్టేషన్, బోర్ల ఫ్లష్సింగ్, డీపెనింగ్ వంటి ఇతర అవసరాల మేరకు అందజేసిన రూ.7.75 కోట్లతో కూడిన ప్రతిపాదనలకు ఆమోదం లభించని నేపథ్యం ఆందో ళన కలిగిస్తోంది.

- 38 మండలాల్లో తాగునీటి ఎద్దడి
- కడప కార్పొరేషన్‌లో తాగునీటికి కటకట
- రాయచోటిలో ఎనిమిది రోజులకు ఒక్కసారే
- కడపలో నీటి ట్యాంకర్ రూ.600

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/రాయచోటి

కడప, అన్నమయ్య జిల్లాల్లో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. కడప కార్పొరేషన్‌లో ఐదు రోజులకు ఒకసారి తాగునీటిని సరఫరా చేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. నెల రోజుల కిందట కడప కార్పొరేషన్ కమిషనర్ తాగునీటి సమస్య తీవ్రతను గుర్తించి, గండికోట నుంచి పెన్నా నదికి రెండు టిఎంసిల విడుదలకు చొరవ తీసుకున్నారు. ఈ ఏడాది వర్షాలు కురవని నేపథ్యంలో పెన్నానదికి విడుదల చేసిన రెండు టిఎంసిల నీరు కడప దరిదాపులకు చేరని నేపథ్యం తాగునీటి ఎద్దడి తీవ్రతను తెలియజేస్తోంది. కడప నగర మధ్య భాగంలోని నాగరాజుపేట మొదలుకుని శివారు ప్రాంతమైన అక్కాయపల్లి వరకు తాగునీటి ఎద్దడి తీవ్రత విస్తరించింది. అక్కాయపల్లి ప్రాంతంలో ట్యాంకరు 2లో

తాగునీటి సమస్యపై యుద్ధప్రాతిపదికన చర్యలు

- అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ 7లో

2లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకుందాం

6లో ఘణనీయంగా తగ్గిన వేరుశనగ

8లో సుల్తానా ఆత్మహత్యపై న్యాయ విచారణ చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజలను మోసగించిన జగన్

- కడప ఉక్కు, టమోటా ప్రాసెసింగ్ యూనిట్లు ఏవీ?
- వివేకా హత్య నిందితుడితో కలిసి రాజకీయాలా?
- పెద్దిరెడ్డి చేతిలో పీలేరు ఎమ్మెల్యే రబ్బరు స్టాంపు
- బస్సుయాత్రలో వైఎస్.షర్మిల

పీలేరులో బస్సుయాత్రలో మాట్లాడుతున్న వైఎస్.షర్మిల

ప్రజాశక్తి-పీలేరు/మదనపల్లె

ఐదేళ్లుగా ప్రజలను మోసగిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌ను ఎన్నికల్లో ఓడించాలని పిసిసి ధ్యక్షులు వైఎస్.షర్మిల అన్నారు. మంగళవారం అన్నమయ్య జిల్లా పీలేరు, వాల్మీకిపురం, మదనపల్లె, తంబళ్లపల్లెలో బస్సుయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ సాగునీరు, తాగునీటి కోసం తలపెట్టిన హంద్రీనీవా కాలవ 90 శాతం పూర్తి కావడంతో మిగిలిన 10 శాతాన్ని పూర్తి చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతులకు అందాల్సిన రాయితీలు అన్నింటిని తుంగలో తొక్కేశారని విమర్శించారు. నాలుగేళ్ళగా రైతులు పండించిన పంటలకు నష్టపరిహారం చెల్లించకుండా చాలా మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడడానికి కారణమయ్యాడని ధ్వజమెత్తారు. నాటి మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి చౌక దుకాణాల ద్వారా ప్రజలకు 11 రకాల నిత్యావసర సరుకులు ఇస్తే, ప్రస్తుత ప్రభుత్వం బియ్యం, చక్కెర మాత్రం ఇస్తూ చేతులు దులుపుకుంటూoదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నాలుగు సార్లు ఆర్టీసీ ఛార్జీలు, ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్య ప్రజల బ్రతుకులను భారంగా మార్చారన్నారు. గతంలో రూ.60కి లభ్యమైన మద్యం బాటిలు, ప్రస్తుతం అదే మోతాదు మద్యం బాటిలు ధర రూ.250కి ఎగబాకిందని ఆరోపించారు. మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి చేతుల్లో పీలేరు ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి ఓ రబ్బరు స్టాంపుగా మారారని, నియోజకవర్గంలో పెత్తనమంతా మంత్రి, ఎంపీలదేనన్నారు. వారు చేస్తున్న దోపిడీ, అనుసరిస్తున్న విధానాలకు చింతల వంత పాడుతున్నారని, సొంత 2లో

ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

నేడు ధ్వజారోహణం

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఈ నెల 317 నుంచి 25వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు మంగళవారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి మూలవర్లకు వ్యాసాభిషేకం, ఆరాధన, అర్చన చేశారు. సాయంత్రం ఆరు నుండి 8 గంటల వరకు వేదపండితులు, 2లో

అంకురార్పణ చేస్తున్న వేద పండితులు

గొంతెండుతోంది..

(మొదటిపేజీ తరువాయి) నీటిని రూ.600 చొప్పున కొనుగోలు చేసుకుని సంపుల్లో నిల్వ చేసుకుంటున్న దుస్థితి నెలకొంది.

'అన్నమయ్య'లో దాహార్తి కేకలు

అన్నమయ్య జిల్లాలో దాహార్తి కేకలు మిన్నంటాయి. వెలిగల్లు రిజర్వాయర్ నుంచి రాయచోటి జిల్లా కేంద్రానికి తాగునీటిని సరఫరా చేస్తున్న సంగతి తెలిసిందే. వేసవి సీజన్ ప్రారంభం కావడంతో నాలుగు రోజుల నుంచి ఎనిమిది రోజులకు ఒకసారి తాగు నీటిని సరఫరా చేస్తుండడం పరిస్థితి తీవ్రత అద్దం పడుతోంది. రాయచోటి మండలంలోని కామాయకుంట హరిజనవాడలో తాగునీటి ఎద్దడి నెలకొనడంతో ఇటీవల కలెక్టరేట్ ఎదుట ఖాళీ బిందెలతో ధర్నా చేయాల్సిన దుస్థితి దాపురించింది. జిల్లా అధికార యంత్రాంగం స్పందించిన దాఖలాల్లేవు. జిల్లా వ్యాప్తంగా రాయచోటి, గాలివీడు, రామాపురం, చిన్నమండెం, సంబేపల్లి, లక్కిరెడ్డిపల్లి, సుండుపల్లి, తంబళ్లపల్లి, బి.కొత్తకోట మండలాల్లో తాగునీటి సమస్య తాండవం చేస్తోంది. జిల్లాలోని తొమ్మిది మండలాల్లో రాయచోటి నియోజకవర్గంలోని ఆరు మండలాలు దాహార్తి ముంగిట నిలవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

చుట్టుముట్టిన తాగునీటి ఎద్దడి

జిల్లాలో 36 మండలాలు ఉన్నాయి. 29 మండలాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడింది. 12 మండలాల్లో తాగునీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చింది. జమ్మలమడుగు, కొండాపురం, మైలవరం, ప్రొద్దుటూరు, మైదుకూరు, బద్వేల్, చాపాడు, కలసపాడు, పోరుమామిళ్ల, గోపవరం, బి.కోడూరు, అట్లూరు, సికె దిన్నె, దువ్వూరు, వేంపల్లి మండలాల్లో ప్రమాదకర పరస్థితులు ఏర్పడినట్లు తెలుస్తోంది. అన్నమయ్య జిల్లాలో తొమ్మిది మండలాల్లో తాగునీటి ఎద్దడి తాండవం చేస్తోంది.

ట్రాన్స్‌పోర్టేషన్‌కు లభించని అనుమతి!

రూ.7.75 కోట్లతో ఆర్‌డబ్ల్యుఎస్ యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేసింది. కడపలో ఏప్రిల్ నుంచి జూన్ నాటికి 264 హ్యాబిటేషన్లలో ట్రాన్స్ పోర్టేషన్, ఫ్లసింగ్, డీపెనింగ్ అవసరాల్ని అంచనా వేసింది. ఇం దులో 33 హ్యా బ్స్‌లో హైరింగ్‌కు రూ.15.90 లక్షలు, 83 హాబ్స్‌లో ఫ్లస్సింగ్, డీపెనింగ్‌కు రూ.1.20 కోట్లు విడుదల కోసం నిరీక్షిస్తోంది. నిధులు ఆలస్యమయ్యేకొద్దీ తాగునీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చనుంది. గ్రామ పంచాయతీ ఫండ్స్‌ను ఉపయోగించుకుని తాగునీటి ఎద్దడిని తాత్కాలికంగా ఎదుర్కోవాలని కోరుతోంది. ఆర్‌డబ్ల్యుఎస్ ప్రతిపాదనలకు అనుమతి లభించని నేపథ్యంలో ట్రాన్స్‌పోర్టేషన్‌పై ఎటువంటి నిర్ణయమూ తీసుకోలేని దుస్థితి దాపురించింది. నెలాఖరు వరకు నాన్చివేత కొనసాగితే మరింత ఎద్దడికి దారి తీసే అవకాశం కనిపిస్తోంది.

డ్రౌట్‌సెల్‌కు ఫిర్యాదుల పరంపర

కడప జిల్లా డ్రౌట్‌సెల్‌కు ఫిర్యాదుల పరంపర కొనసాగుతోంది. తీవ్రత కలిగిన సదరు 12 మండలాల నుంచి డ్రౌట్‌సెల్‌కు 112 ఫిర్యాదులు అందడం తీవ్రతకు అద్దం పడుతోంది. అత్యధికంగా జమ్మలమడుగులో 12, కలసపాడులో తొమ్మిది, కొండాపురంలో ఎని మిది, మైలవరంలో ఎనిమిది, దువ్వూరులో ఏడు, మైదుకూరులో ఆరు, సిద్ధవటంలో ఆరు, పెండ్లిమర్రి ఆరు చొప్పున ఫిర్యాదుల పరంపర కొనసాగుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

ట్యాంకర్ల ద్వారా నీటిని పట్టుకుంటున్న ప్రజలు

పుత్తాను ఎమ్మెల్యేగా, చంద్రబాబును సిఎంగా చేసుకుందాం

ప్రజాశక్తి- కడప అర్బన్

సైకిల్ గుర్తుకు ఓటు వేసి పుత్తాను ఎమ్మెల్యేగా, చంద్రబాబును సిఎంగా చేసుకుం దామని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ కోరారు. మంగ ళవారం చెన్నూరు మండలంలోని రామనపల్లి పం చాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పుత్తా నరసింహా రెడ్డి, పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి కమలాపురంలోనే నివాసం ఉంటూ 20 సంవత్సరాల నుంచి నిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజల గళమై పనిచే స్తున్నారన్నారు. పుత్తా ఎమ్మెల్యే అయితే అన్ని వర్గాల అభ్యున్నతి, అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేస్తారని చెప్పారు కార్యక్రమంలో యూనిట్ ఇన్‌ఛార్జి కొప్పోలి కృష్ణా రెడ్డి, టిడిపి నాయ కులు లింగ దిన్నె శివారెడ్డి, బిసిసెల్ అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం, ముండ్ల నరసింహా రెడ్డి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకుందాం

- చర్చ వేదికలో వక్తల పిలుపు

ప్రజాశక్తి - కడప

త్వరలో నిర్వహించబోయే ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని చర్చ వేదికలో వక్తలు పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం "ఇండియా వేదిక- గెలుపు అవసరం' అనే అంశంపై చర్చావేదిక నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎ. సత్తార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మతోన్మాదం, కార్పొరేట్లకు అవినీతి విధానాలతో దేశ సంపద దోచుపెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తులు ఇష్టారాజ్యంగా ప్రయివేటీకరణ పేరుతో అమ్మేస్తున్నారని చెప్పారు. మత ప్రాతిపదికన సిఎఎ పౌరసత్వ చట్టాలు లాంటివి చేయడం, మణిపూర్ రాష్ట్రంలో స్త్రీలను వస్త్ర విహీనులను చేయటం, వేలాది దళిత క్రిస్టియన్లను చంపి ఆ రాష్ట్ర బిజెపి ప్రభుత్వమే రాజ్య హింసకు పాల్పడింది అని అన్నారు. బిజెపి ప్రభుత్వ అధినేతలే రాజ్యాంగాన్ని మారుస్తాం అంటున్నారు అని చెప్పారు. ఎస్‌సి, ఎస్టిఇ, బిసి, మైనార్టీలకు రిజర్వేషన్లు అట్రాసిటీ యాక్ట్‌ను తొలగిస్తామని అవాకులు చవాకులు మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు, జగన్, పవన్‌కల్యాణ్ బిజెపికి తొత్తులుగా మారారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిములకు కల్పించిన నాలుగు శాతం రిజర్వేషన్ తొలగిస్తామని అమిత్‌షా చెప్పినా వైసిపి, టిడిపి ,జనసేన పార్టీలు బిజెపితో అంట కాగుతున్నాయని తెలిపారు. ఎన్నికలలో లౌకిక ప్రజాస్వామ్య ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరమెంతైనా ఉందని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, ఆమ్ ఆత్మీయ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు, ఎం ఆర్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దస్తగిరి, కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ స్థానం టికెట్ ఆశావహులు ,ప్రముఖ సంఘ సేవకులు సలావుద్దీన్, హేతువాద సంఘం అధ్యక్షులు సి ఆర్ వి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, ఉపాధ్యక్షులు-నాసిర్ హుస్సేన్, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఇల్లూరి కృష్ణారెడ్డి, లోక్ సత్తా పార్టీ నాయకులు దేవర కృష్ణ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చర్చ వేదికలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ సలావుద్దీన్

వైసిపి నేతల ధనదాహంతోనే నీటి కష్టాలు

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

వైసిపి అధికారంలోకి రాగానే ఆ పార్టీ నేతల ధన దాహంతో పెన్నా నది సంపద అయినా ఇసుకను విచ్చలవిడిగా తోడేయడంతో నదీ జలాలు ఇంకిపోయి, నగర ప్రజలకు నీటి కష్టాలు వచ్చాయని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. ద్వారకా నగర్‌లోని కడప అసెంబ్లీ మాధవి నివాసంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నేతలు టిప్పర్లలో ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలించి కోట్ల రూపాయలు వెనకేసుకున్నారని, అరికట్టాల్సిన అధికారులు చూస్తూ ఉండిపోయారని వాపోయారు. 3 లక్షల 77 వేల నగర జనాభాకు, రోజువారి అవసరాలకు 47 లక్షల మిలియన్ లీటర్ల నీరు సరఫరా చేయాల్సి ఉందన్నారు. నగరపాలక సంస్థ అధికారులకు ముందుచూపు లేని కారణంగానే నాలుగైదు రోజుల కోమారు నీరు సరఫరా కావడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆయన చెప్పారు. కార్పొరేషన్కు తగ్గ మౌలిక వసతులు ప్రజలకు అందడం లేదని, కనీసం నీరు, విద్యుత్ అందివ్వడంలో ఈ ప్రభుత్వం, నగర పాలక సంస్థ ఘోరంగా వైఎల్యం చెందాయని ఆయన మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే, ప్రతి ఇంటికి కొల్లాయి కనెక్షన్ తో పాటు నిరంతరాయంగా నీరు సరఫరా చేసి, నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చేస్తామని ఆయన నగర ప్రజలకు హామీ ఇచ్చారు. సమావేశంలో నగర ప్రధాన కార్యదర్శి పార్వతి పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఒ అనురాధ

విద్యార్థుల సామర్థ్యాల అంచనాకే పరీక్ష : డిఇఒ

ప్రజాశక్తి- కడప అర్బన్

విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయడానికే స్టేట్ లెర్నింగ్ అచీవ్‌మెంట్ పరీక్ష నిర్వహించామని జిల్లా విద్యాశాఖ అధికారి మర్రెడ్డి అనురాధ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా 121 ప్రభుత్వ, ప్రయివేట్ యాజమాన్యాలలో 4వ తరగతి విద్యార్థులకు చదవడం, రాయడం అనే వాటిని పరీక్ష నిర్వహించామని తెలిపారు. ఆమె కడప మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కాగితాల పెంట, నగరపాలక ప్రాథమిక పాఠశాల ఇందిరానగర్‌తో పాటు సమీప మండలాలైనా చింతకొమ్మదిన్నె పాఠశాలను తనిఖీ చేశారు. ఆమె వెంట సెక్రటరీ శంకరయ్య, సమగ్ర శిక్ష ఎఎంఒ ధనలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారులు పాలెం నారాయణ, ఇషాద్ అహ్మద్ పాల్గొన్నారు.

హిందూ, ముస్లిములు ఐక్యంగా ఉండాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చెన్నూరు

హిందూ, ముస్లిములు కలిసి మెలిసి అన్నదమ్ముల్లా ఉండాలని కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో డాక్టర్ల అసోసియేషన్, చమ్మక్ హెల్పింగ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐక్యత సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఈదుల్ పిత్రి జరుపుకున్న సందర్భంలో హిందూ సోదరులను గౌరవించి వారిని సత్కరింపజేయడం అభినందనీయమని చెప్పారు. ఆల్ ఇండియా టిబ్బి కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ పంషీర్ యునాని మెడికల్ కళాశాల గురించి తమ దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. తీసుకొచ్చేందుకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ జిఎన్ భాస్కర్ రెడ్డి, ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్ టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, ఆర్‌విఎస్ఆర్ సర్పంచ్ సిద్ది గారి వెంకటసుబ్బయ్య, ఎంపిటిసి సాధక్ అలి, అన్వర్ బాష, మునీర్ అహ్మద్, కరీం, అబ్దుల్ రబ్, రవి రెడ్డి, హిందూ ముస్లిం సోదరులు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వీరశివారెడ్డి విమర్శలు విడ్డూరం

ప్రజాశక్తి - కడప అర్బన్

పూటకో పార్టీ మార్చే మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డి చంద్రబాబు, పుత్తా నరసింహారెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వా కార్యదర్శి హరి ప్రసాద్, కమలాపురం నియోజకవర్గ నాయకులు గంధం మోహన్, టక్కోలి కృష్ణారెడ్డి, గంధం ప్రసాద్ గన్నేపాటి మల్లేష్ పేర్కొన్నారు. శనివారం శనివారం హరి టవర్స్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నాయకుడు చంద్రబాబు నాయుడు టికెట్లు అమ్ముకున్నారని వీర శివారెడ్డి అన్నారని, ఆయన పార్టీలో ఉన్నప్పుడు ఎన్ని కోట్లు పెట్టి టికెట్లు కొన్నారో చెప్పాలన్నారు. ఊసరవెల్లి రాజకీయాలు మానుకోవాలని హితువు పలికారు. రాజకీయాలలో గెలుపోటములు సహజమని, పుత్త నరసింహారెడ్డి గెలిచినా, ఓడిన ఒకే పార్టీలో ఉన్నారని చెప్పారు. పార్టీలో ఉండి కూడా పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసిన చరిత్ర వీరశివారెడ్డిది అన్నారు.

అంకురార్పణ..

(మొదటిపేజీ తరువాయి) అర్చకులు వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. బాజాభజంత్రీలు నడుమ వేద పండితుల మంత్రోచచరణ్లలతో అంకురార్పణం చేశారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు హారతి ఇచ్చారు. కేరళ వాయిద్య కారులు ప్రదర్శన పలువురిని ఆకట్టుకొంది. బ్రహోత్సవాలలో ప్రతి రోజు ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహన సేవలు జరుగుతాయి. కార్యక్రమంలో టిటిడి డిప్యూటి ఇఒలు నటేష్‌బాబు, ప్రశాంతి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

నేడు ధ్వజారోహణం

ఈ నెల 17న ఉదయం 10.30 నుంచి 11 గంటలకు మిథునలగ్నంలో ధ్వజారోహణం ఉంటుంది. సాయంత్రం 4 నుంచి రాత్రి 7 గంటల వరకు పోతన జయంతి, కవి సమ్మేళనం కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు శేష వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణులు భక్తులకు దర్శనమిస్తారు.

22న శ్రీ సీతారాముల కల్యాణం

ఏప్రిల్ 22వ తేదీన రాత్రి 6.30 నుంచి 8.30 గంటల వరకు సీతారాముల కల్యాణం వేడుకగా నిర్వహిస్తారు. ప్రజలు రూ.750 చెల్లించి కల్యాణంలో పాల్గొనవచ్చు. వీరికి ఒక ఉత్తరీయం, రవికె, లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారు. ఆ తరువాత తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు.

ప్రజలను మోసగించిన..

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయాలు ఏవి తీసుకోవడం లేదని తెలియజేశారు. ఐదేళ్ళ వైసిపి పాలనలో పోలవరం కానీ, కడప స్టీల్ ప్లాంట్ గురించి కానీ పట్టించుకోలేదన్నారు. పీలేరు ప్రాంతంలో ఎక్కువగా టమోటా పండిస్తుండడంతో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇక్కడ కోల్డ్ స్టోరేజ్ కానీ, టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కానీ ఏర్పాటు చేయలేదని విమర్శించారు. బిజెపి, టిడిపి, జనసేన, వైసిపి వల్ల రాష్ట్రానికి ఒక లాభం కూడా జరగలేదని, జగన్, చంద్రబాబు మోడీకి తొత్తులుగా ఉన్నారని, ఈ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు. వైఎస్ బిడ్డగా తాను వచ్చానని ఆశీర్వదించి కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాజన్న రాజ్యాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పీలేరు, మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థులు బాలిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, మల్లెల పవన్ కుమార్‌రెడ్డి, సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి నరసింహులు, ఆప్ పార్టీ నాయకులు, మదనపల్లె కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులురెడ్డి సాహెబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నజీర్ అహ్మద్, గాజుల భాస్కర్, శ్రీవర్ధన్ చౌదరి, అమృత తేజ పాల్గొన్నారు.

వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పస్తం అంజి

ప్రజాశక్తి-కడప

బేడా బుడగ జంగం జిల్లా నాయకులు పస్తం అంజి వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డారు. నియామక పత్రాన్ని మంగళవారం వైసిపి జిల్లా అధ్యక్షులు కె. సురేష్ బాబు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి కార్యకర్తగా, యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా, బూత్ కన్వీనర్‌గా అంజి అందించిన సేవలను గుర్తించి వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. పస్తం అంజి మాట్లాడుతూ తనను ప్రధాన కార్యదర్శిగా నియమించిన సురేష్ బాబుకు, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి, రాష్ట్ర డిప్యూటీ సీఎం, కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్‌బి. అంజాద్ బాషాకు, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నిందితుల అరెస్టును చూపుతున్న పోలీసులు

కర్ణాటక మద్యం స్వాధీనం

- ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

కర్ణాటక మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను మదనపల్లి ఎస్ఇబి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి సెబ్ సిఐ రమేష్‌రెడ్డి కథనం మేరకు వివరాలు..బి.కొత్తకోట ఎస్‌సి కాలనీకి చెందిన గోవర్ధన్, నరసింహులు, బి.కొత్తకోటకు చెందిన సి.వెంకటేష్ అనే ముగ్గురు వ్యక్తులు కలిసి రెండు ద్విచక్ర వాహనాల్లో సుమారు 200 టెట్రా ప్యాకెట్లను వేర్వేరుగా కర్ణాటక నుంచి బి.కొత్తకోటకు తరలిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే సిబ్బందితో వెళ్లి బి.కొత్తకోట తానా మెట్ట చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు చేపట్టగా నింది తులు ముగ్గురు పట్టుబడడంతో వారి వద్ద నుంచి మద్యం, ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి స్టేషనుకు తరలించినట్లు తెలిపారు. విచారణ అనంతరం వారిపై కేసు నమోదు చేసి ము గ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

కడుపునొప్పి తాళలేక నవ వధువు ఆత్మహత్య

ప్రజాశక్తి-గాలివీడు

కడుపునొప్పికి తాళలేక విషపు గుళికలు మింగి నవ వధువు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..చక్రాపేట మండలం టంగుటూరివాళ్ళ పల్లెకు చెందిన భువనాక్షి శివయ్య పెద్ద కుమార్తె జానకి(21)కి 15 రోజుల క్రితం గాలి వీడు మండలంలోని పూలీకుంటరెడ్డి వారిపల్లిలో మాలిశెట్టి శివశంకర్‌కు వాహమైనట్లు తెలిపారు. మృతురాలు కడుపు నొప్పి, వెన్నునొప్పికి తాళలేక సోమవారం కడప లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి వచ్చి చికిత్స చేయిం చుకొని వెళ్లినట్ల చెప్పారు. ఇంటికి వచ్చిన తర్వాత కడుపునొప్పి తీవ్రతరం కావడంతో తట్టుకోలేక విషపు గుళికలు మింగి ఆత్మ హత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి శివయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలై ప్రాణాపాయం తప్పిన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో జరిగింది. బాధితుడి కుటుంబ సభ్యుల తెలిపిన వివరాల మేరకు.. గుండ్లపల్లి పంచాయతీ మురుసుపల్లి బురుజుకు చెందిన జి.సిద్ధారెడ్డి పని నిమిత్తం తంబళ్లపల్లెకు వచ్చినట్లు తెలిపారు. తిరిగి ఇంటికి వెళ్లేందుకు హరిత సర్కిల్లో నిలుచుని ఉండగా కడప నుంచి వరిగడ్డి లోడుతో వస్తున్న ట్రాక్టర్ గడ్డి తలకు తగలడంతో కింద పడిపోయారని చెప్పారు. వెనక ట్రాలీ చక్రం అతని కుడి కాళ్ళపై ఎక్కడంతో స్థానికులు కేకలు వేయడంతో వెంటనే ట్రాక్టర్ డ్రైవర్ బ్రేకులు వేయడంతో ప్రాణాపాయం తప్పిందని అన్నారు. కుడికాలు విరగడంతో108 ఇఎంపి మోహన్, పైలట్ శివలు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని బాధితుడిని మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

వైసిపి నుంచి టిడిపిలోకి చేరికలు

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని వంగిమల్ల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు వీరబల్లి సొసైటీ ప్రెసిడెంట్ కల్లూరు రామ్మోహన్‌రెడ్డితో పాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు రాజంపేట అసెంబ్లీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలసుబ్రమణ్యం, పార్లమెంటు అధ్యక్షులు జగన్మోహన్‌రాజు సమక్షంలో టిడిపిలో చేరారు. టిడిపి పార్టీలో చేరిన వారిలో పద్మనాభరెడ్డి ఈశ్వరయ్య, ప్రతాప్‌రెడ్డి, చింతాతి రామయ్య, పెదివిటి జయరామయ్య, పెద్దివిటి రామ్మోహన్, వేణుగోపాల్, బుల్లెట్ బాబ్జి కుటుంబ సభ్యులు, చాంద్‌బాషా, జయరామిరెడ్డి, మహబూబ్ ఖాన్, నాగేశ్వర్‌రెడ్డి, తాజీర్, వెంకటరామయ్య, శంకర్ రెడ్డి, బసిరెడ్డి, ఆదినారాయణ, రఫీ నెంబర్, రమణ రామయ్య, నాగభూషణ, సతీష్ , గౌస్ , మెహబూబ్ ఖాన్, ఎస్ బి రామ్ సాబ్, అబ్దుల్ ఖాదర్, మహబూబ్ ఖాన్, పరమేశ్వర, చందు, శీను, ఈశ్వరయ్య, విశ్వనాథ కిషోర్ బొంగానీ రామచంద్ర. శివారెడ్డి, నాగేశ్వర, ఇందిరెడ్డి, మల్‌రెడ్డి, ఇందిరెడ్డి నరసింహరెడ్డి,షేక్ అక్బర్, బొంగాని మల్లయ్య, బ్లేడ్ బాబ్జి ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో వైసిపికి ముఖ్యనాయకుడిగా ఉన్న రామ్మోహన్‌రెడ్డి టిడిపిలో చేరడం హర్షణీయమన్నారు. టిడిపిలో ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. వైసిపి అరాచక పాలనను చూసి చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో టిడిపిలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన సాగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరముందని అన్నారు.వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు తాటిగుట్ల శ్రీధర్‌రెడ్డి రెడ్డప్పరెడ్డి, మండల కన్వీనర్ భానుగోపాల్‌రాజు పెద్దవీడు నాయకులు సురేంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన కల్లూరి రామ్మోహన్‌రెడ్డి

కూటమితోనే అభివృద్ధి సాధ్యం

ఎన్నికల ప్రచారంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమని జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం రైల్వేకోడూరు మండలం లక్షింగారిపల్లి పంచాయతీలోని అబ్బినాయుడిపల్లి, యానాదిపల్లి, దళితవాడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. అభ్యర్థి అరవ శ్రీధర్, ముక్కా సాయివికాస్‌రెడ్డి సతీమణి శిరీష ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పగడాల చంద్రశేఖర్, పగడాల వెంకటేష్, నాగరాజు, సర్పంచ్ సంయుక్త, నరసిం హులు, రామసుబ్బయ్య, బీదం నవీన్‌కుమార్, శ్రీకారం ప్రకాష్, సౌరంసాయి, జయప్రకాష్, కోమ్మశివ, నీలకంఠయ్య, సర్పంచ్ చంద్ర, మర్రి చిన్నయ్య, కోట లోకనాథం, ఏసుబు, పరమేశ్వర్, కోట శివయ్య, బి రాజేష్, చంటి,కె సుబ్బారాయుడు, హరి, బాబు, రెడ్డయ్య, బి.నాగరాజు, నారాయణరెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనార్టీలంతా జగన్ వెంటే : 'గడికోట'

ప్రజాశక్తి-రామాపురం

గతంలో మైనార్టీలు వైఎస్ఆర్ వెంటే ఉండేవారని నేడు జగన్ వెంటే ఉన్నారని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నీలకంఠరావుపేటలో వైఎస్ఆర్ పార్టీ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో సమావేశమై ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి, ఎంపీ మిథున్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. ముస్లిముల అభ్యున్నతికి, సంక్షేమానికి సిఎం జగన్ ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. రాజకీయాల్లో కూడా అధిక ప్రాముఖ్యతను కల్పించారని పేర్కొన్నారు. టిడిపి అధ్యక్షులు అధికార దాహంతో జనసేన, బిజెపితో పొత్తు పెట్టుకున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ గడికోట జనార్ధన్‌రెడ్డి జడ్‌పిటిసి మాసన వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్‌రెడ్డి, నల్ల గుట్టపల్లి సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, రాము, ముస్లిం నాయకులు అయూబ్ జాఫర్, కతీఫ్, మాజీ సర్పంచ్ రఫీ, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లిం సంఘాల నాయకులతో గడికోట మోహన్‌రెడ్డి

ఏనుగుల దాడిలో కర్బూజ, మామిడి పంటలు ధ్వంసం

ధ్వంసమైన పంటలను చూపుతున్న నష్టపోయిన రైతులు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలం బాలిరెడ్డిపల్లె ఇందిరా నగర్ ప్రాంతంలో గత సోమవారం రాత్రి ఏనుగుల మంద దాడి చేసి మామిడి, కర్బూజా తోటలను ధ్వంసం చేశాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. డమ్ము పార్వతమ్మకు చెందిన ఐదెకరాల్లో మూరముట్ల గురుప్రసాద్‌కు చెందిన ఐదుఎకరాలలో, డబ్బు వెంకటరమణకు చెందిన ఐదు ఎకరాలలో కర్బూజా పంటను ఏనుగులు పూర్తిగా ధ్వంసం చేసాయని అన్నారు. వణుకు రాజుకు చెందిన ఐదు ఎకరాలలోని మామిడి చెట్లను కొమ్మలు విరిచేసి పంటను నాశనం చేశాయని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఏనుగు వై.కోట అటవీ ప్రాంతానికి వెళ్లాయని రైతుల తెలిపారు. ఆటవీశాఖ,ఉద్యానవన శాఖ అధికారులు ఏనుగులు ధ్వంసం చేసిన పంట పొలాలను పరిశీలించి పంట నష్టాన్ని నమోదు చేశారని రైతులు కోరారు. పంట నష్ట పరిహారాన్ని అందించి ఆదుకోవాలని వేడుకున్నారు. పతి ఏడాది వేసవిలో అటవీ సరిహద్దు గ్రామాలలో నీటి కోసం ఏనుగులు రావడం పంట పొలాలను ధ్వంసం చేయడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. అటవీశాఖ అధికారులు ఏనుగుల దాడి నుంచి పంట పొలాలను రక్షించాలని రైతులు కోరుతున్నారు.

విద్యార్థులతో ఫౌండేషన్ సభ్యులు

పట్టుదలతో చదివితే విజయం సొంతం

- డాక్టర్ స్వాతి చక్రపాణి, రామ్‌కుమార్ సూచన

ప్రజాశక్తి- బి.కొత్తకోట

కురబలకోట మండలం, బద్దిపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం హైదరాబాద్ నగరంలోని సమరిటన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రామ్ కుమార్, ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ స్వాతి, గీతలు సందర్శించారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతూ వేసవి సెలవులలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ పిల్లలకి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి క్లుప్తంగా వివరించారు. మీరు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని తద్వారా పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురాని పేర్కొన్నారు. ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు విద్యాసామగ్రితో పాటు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.వి.రమణ పాల్గొన్నారు.

శస్త్రచికిత్సకు ఆర్థిక సాయం చేయండి

- బాధితుడు రాజు వేడుకోలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పిటిఎం మండలం,మల్లెల పంచాయితీకి చెందిన తలారిరాజు ప్రమాదవశాత్తు కింద పడడంతో కాలుకి తీవ్ర గాయమైంది. గతంలో తనకు కాలు దెబ్బతినగా శస్త్రచికిత్స చేసి రాడ్ వేశారని, తిరిగి అదే కాలుకు తీవ్ర గాయమైందని అన్నారు. తిరుపతిలో రమాదేవి ఆస్పత్రిలో వైద్యులు కాలులోని రాడ్డు దెబ్బతిందని, సర్జరీ నిమత్తం దాదాపు రూ.50వేలు రూపాయలు ఖర్చవుతుందని చెప్పారని అన్నారు. తాను ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నానని, కాలు దెబ్బతిన్న కారణంగా పనులు చేసుకోలేకపోతున్నానని ఆవేదన వ్యకతం చేశారు. దాతలు తనపై కరుణ చూపి శస్త్రచికిత్సకు అయ్యే ఖర్చు చేసి ఆదుకోవాలని వేడకున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ దాతలు స్పందించి రాజు చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం అందజేయాలని.యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రాజశేఖర్ కోరారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాజు

18న 'ద్వారక' నామినేషన్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

తంబళ్లపల్లి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి ఈ 18న గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నట్లు వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్ అహ్మద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ 18న ఉదయం 10 గంటలకు తంబళ్లపల్లి తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించ నున్నారని పేర్కొన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో తంబళ్లపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన ఘనత పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మరోసారి ఆయనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని కోరారు. నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని తెలిపారు. కార్యక్రమానికి వైసిపి నాయకులు, కార్యకర్తలు, పెద్దిరెడ్డి అభిమానులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

మామిడి తోట దగ్ధం

ప్రజాశక్తి-చిన్నమండెం

మండలం దేవగుడిపల్లి గ్రామం లోని రౌతు కుంటకు వెళ్లే దారి పక్కన ఉన్నటు వంటి బెంగళూరుకు చెందిన లాల్‌ఖాన్ కు మారుడికి సంబంధించిన మామిడి తోటకు గు ర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారతీ సంద ర్భంగా బాధిత రైతు మాట్లాడుతూ ఎవరో కం చెకు నిప్పంటించారని, సుమారు 30 సంవ త్స రాల నుంచి ఉన్న మామిడి చెట్లు వందకు పైన కాలిపోయాయని పేర్కొన్నారు.లక్ష రూపాయ లకుపైగా నష్టం వాటిల్లిందని తెలిపారు.

ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

టిడిపి అధికారంలోకొస్తే కరువు తాండవమే

ప్రజాశక్తి-వీరబల్లి

చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కరువు తాండవమేనని ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, మాజీ ఎంపిపి విజయభాస్కర్‌రెడ్డి, యువ నాయకుడు విజయ సాగర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం అంచల వండ్లపల్లి, ముద్దంవారిపల్లి, కంసులపల్లి, లెగిసెట్టివారిపల్లి, నేతి వాండ్లపల్లి, కృష్ణమయ్యగారిపల్లి, కొత్తపేట, కుందేటివారిపల్లి, జింక అర్జునవాడ, కొత్తపేట మెయిన్, రాచపల్లి, అట్లువారిపల్లి, సానిపాయి, గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని గెలిపించాలని వారు కోరారు. వైసిపి పాలనలో సంక్షేమం ప్రతి గడపకు అందిందని, ఆ సంక్షేమం అలాగే కొనసాగాలంటే మరోసారి వైసిపి అధికారంలోకి రావాలని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ అమర్నాథరెడ్డి, శ్రీరాముల్ రెడ్డి, వైసిపి నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి 'కందుకూరి'

జమ్మలమడుగు రూరల్ : తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి, సాహితీ వేత్త, స్త్రీ జనోద్ధారకుడు, సంఘసంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం అని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. మంగళవారం కందుకూరి వీరేశలింగం జయంతిని పురస్కరించుకొని జమ్మలమడుగులో ముద్దనూరు రోడ్డులోని పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ విద్యార్థినులతో కందుకూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, సూరి, రాఘవ,పాల్గొన్నారు.

న్యాయ యాత్రకు తరలిన నాయకులు

ప్రజాశక్తి - రామసముద్రం

మదనపల్లిలో పిసిసి చీఫ్ షర్మిల నిర్వహిస్తున్న ఎపి న్యాయ యాత్రసభకు రామసముద్రం మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు కొండూరు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మదనపల్లి సభకు మండలం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ శాసనసభ అభ్యర్థి మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి గెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు.

యువకుల మధ్య ఘర్షణ

పలువురికి గాయాలు

ఇరు గ్రూపులపై కేసు నమోదు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని మంగళవారం అంబకపల్లి రోడ్డు జ్యోతి హాస్పిటల్ సమీపంలో యువకులు ఘర్షణ పడిన సంఘటనలో పెద్ద జుటూరుకి గ్రామానికి చెందిన వేణు, వంశీ, పాండు, కృష్ణారెడ్డి, జస్వంత్.. పట్టణంలోని ఎరగుడు పాలెంకు చెందిన మల్లికార్జున, చందు,పండు, నాగిరెడ్డి మరి కొంతమంది యువకులకు గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు.. కడప రోడ్డు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు వద్ద వేణు, మరి కొంతమంది కారు తిప్పుకుంటూ ఉండగా..అదే సమయంలో బైక్‌పై వస్తున్న ఎరగుడు పాలెంకు చెందిన మల్లికార్జున వస్తున్న సమయంలో బైక్‌కు కారు తగిలింది అని కారులో వెళ్లేవాళ్లు అక్కడ కారు ఆపకుండా వెళ్లడంతో మల్లికార్జున తన మిత్రులకు ఫోన్ చేసి కారును వెంబడించి అంబకపల్లి రోడ్డులోని జ్యోతి హాస్పిటల్ సమీపంలోకి వచ్చేసరికి క్రాస్ చేశారు. అక్కడ మల్లికార్జున, అతని మిత్రులు కారులో ఉన్న వారితో మాట మాట అనుకుంటూ ఘర్షణకు దిగారు. ఇరువురు వారికి సంబంధించిన వారికి ఫోన్ చేసుకోవడంతో వారందరూ అక్కడకి చేరుకోని ఘర్షణ పడ్డారు. చుట్టూ పక్కన ఉన్న వాళ్ళు ఇరువర్గాలను విడిపించే ప్రయత్నం చేయగా వారి మీదకి కూడా వెళ్లడంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘర్షణలో ఇరువర్గాలకు గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు సంఘటన స్థలం చేరుకుని అక్కడున్నవారిని చెదరగొట్టి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గాయాలైన వారిని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. రెండు వర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు : 'చింతల'

ప్రజాశక్తి-కలకడ

పార్టీ బలోపేతానికి కార్యకర్తలే పట్టుకొమ్మలని పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాత్రి స్థానిక బాలయ్యగారిపల్లి పంచాయతీ జరిగడ్డ సమీపంలో ఉన్న మామిడి తోపులో కార్యకర్తల సమావేశం నిర్వహించడం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని అన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని గెలిపించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్య కర్తకు మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్, మండల పార్టీ కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సింగల్ వండ చైర్మన్ వెంకటరమణారెడ్డి, మండలం లోని కార్యకర్తలు,

మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

అభిమానులు పాల్గొన్నారు.

150 కుటుంబాలు టిడిపి నుంచి వైసిపిలో చేరిక

టిడిపి నాయకులను వైసిపిలోకి ఆహ్వానిస్తున్న రమేష్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని కసిరెడ్డిగారిపల్లె, గువ్వలచెరువు, గోపగుడిపల్లె గ్రామాలలో 150 కుటుంబాలు టిడిపి నుంచి వైసిపిలోకి మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డిల సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని ఈ సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని అన్నారు. నాయకునికి రాష్ట్ర ప్రజలందరూ మద్దతు పలికి మరల ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని, ఎంపీ మిథున్‌రెరెడ్డిని గెలిపించాలన్నారు. ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి వైసిపి ప్రభుత్వానికి మద్దతు పలికి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సుదీప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, మం డల కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, జడ్‌పిటిసి, వెంకటరమణ, సింగిల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, భూష ణ్‌రెడ్డి, వైసిపి నాయకులు మహేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపిపి ప్రభాకర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రేఖం నారాయణ, రఘు రామయ్య, శివయ్య, యోగానందరెడ్డి, సుకుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపి టిసిలు, మాజీ సర్పం చ్‌లు, మాజీ ఎంపి టిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం :'దాసరిపల్లి'

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

తనకు ఒక అవకాశం ఇచ్చి తంబళ్లపల్లి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజక వర్గాన్ని పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా, అన్నిరంగంలో అభివృద్ధి చేసి చూపిస్తానని టిడిపి ఎమ్మెలే అభ్యర్థి దాసరపల్లి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మందలవాండ్లపల్లి పంచాయతీలో జయహో బిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకపారిశ్రామంగా ఏర్పాటు చేసి, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తారని, హెచ్ ఎన్ఎస్ఎస్ కాలవ ద్వారా చెరువులకు, కుంటలకు నీరు వచ్చే ఏర్పాటు చేస్తామని అన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత బిసిలకు చట్టం తేవడం జరుగుతుందని, 50 సంవత్సరాలు నిండిన అర్హులైన బిసిలందరికీ పింఛన్ అందిస్తామని నియోజకవర్గ పరిశీలకులు తులసిధర్‌నాయుడు పేర్కొన్నారు. జగనోమ్హన్‌రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత బిసిలకు తీవ్ర అన్యాయం జరిగిందని, నియెజవర్గ నాయకుడు మల్లికార్జుననాయుడు తెలిపారు. మాజీ టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ బిసిలకు రక్షణ చట్టం, నిరుద్యోగులకు ఉపాధి, అన్నదాతకు ప్రతి సంవత్సరం రూ.20వేలు

మాట్లాడుతున్న జయచంద్రారెడ్డి

ఆర్థిక సాయం అందుతుందని చెప్పారు. అనంతరం గిరిజన తాండాలకు చెందిన 50 మంది టిడిపిలో చేరారు. కార్యక్రమంలో బిసి అధికార ప్రతినిధి త్యాగరాజు, చిన్నికృష్ణ, శంకర్‌రెడ్డి, మండల టిడిపి నాయకులు వేణు గోపాల్‌రెడ్డి, బుసిరెడ్డి నాగేశ్వరరెడ్డి, టిడిపి కార్యకర్తలు సాంబా, మోహన, ప్రభాకర్‌రెడ్డి, రామంజులు, పవనకుమార్‌రెడ్డి, రామదాసు నాయిక్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో నల్లారి కుటుంబ సభ్యులు

పేదలకు రెండు సెంట్ల ఇంటి స్థలం ఇస్తాం

ప్రజాశక్తి-పీలేరు

ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి రాగానే అర్హులైన పేదలకు రెండు సెంట్ల ఇంటి స్థలం కేటాయించి ఇంటి నిర్మాణం చేపట్టడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వ పరంగా సాయం అందిస్తామని పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి కుమార్తె వైష్ణ రెడ్డి, ఆయన సతీ మణి నల్లారి తనూజా రెడ్డిలు పేర్కొన్నారు. కిషోర్‌రెడ్డి ఆశయసాధన, ఆయన గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని సుధా సుదీర్‌వీధి, అయ్యప్పరెడ్డి కాలనీ, తదితర ప్రాంతాల్లో బాబు ష్యూరిటీ-భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి-ములకలచెరువు

అగ్నిప్రమాదాలు నివారణకు ముందస్తు జాగ్రతలు పాటించాలని అగ్నిమాపక ఫైర్‌మేన్ కృష్ణయ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రామకృష్ణ ఫిల్లింగ్ స్టేషన్‌లో సిబ్బందికి అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రతలు, సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పని సరిగా అగ్నిప్రమాదాలపై అవగాహన కలిగి ఉండే ప్రమాదాలు జరిగిన సమయంలో నివారించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది గణేష్, వీరభద్రరెడ్డి, చలపతి, మనోజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజీనామా పత్రాలు ఎంపిడిఒకు ఇస్తున్న వాలంటీర్లు

వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-చాపాడు

నక్కలదిన్నె, పల్లవోలు సచివాలయ పరిధిలో పనిచేస్తున్న అయిదుగురు వాలంటీర్లు మంగళవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను వారు ఎంపిడిఒ మహబూబ్ బీకి అందజేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్మోహన్‌రెడ్డి గెలుపునకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఎన్నికల్లో పాల్గొనేందుకు వాలంటరీ వ్యవస్థ అడ్డ వస్తుండడంతో వాటికి రాజీనామా చేశామని తెలిపారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేశారని, వాటిని ప్రతి ఇంటికి వెళ్లి గుర్తు చేస్తామని తెలిపారు. సోమవారం కూడా 16 మంది వాలంటర్లు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. **జమ్మలమడుగు రూరల్ :** మండల పరిధిలోని పి.బొమ్మేపల్లి గ్రామంలో పదిమంది వాలంటీర్లు రాజీనామా చేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ పి.బొమ్మేపల్లి గ్రామ పంచా యతీలో మొత్తం 11 మంది వాలంటీర్లు ఉన్నారని తెలిపారు. రాజీనామా పత్రాలను ఎంపిడిఓకు సమర్పించామన్నారు. నాయబ్ రసూల్, ఆచారి, ఆదిలక్ష్మి, ఆది నారాయణ రెడ్డి, వేణు, అర్జున్, బాలాజీ నాయక్, నాగేంద్ర, గురివిరెడ్డి, కుమారస్వామి, వీణాదేవి రాజీనామా చేశారు. **కలకడ :** ఐదుగురు వాలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. మండలం లోని ముడి వారిపల్లి పం చాయతీకి చెందిన నలుగురు వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీ నామా చేసినట్లు తెలిపారు. దేవులపల్లి పంచాయతీకి చెందిన మరో వాలంటీరు తమ రాజీనామా పత్రాన్ని ఎంపిడిఒకు సమర్పించినట్టు తెలిపారు. **రామాపురం:** మండలంలోని రాచపల్లి, చిట్లూరు, గువ్వలచెరువు, గ్రామాల్లో పనిచేస్తున్న వాలం టీర్లు మంగళవారం రాజీనామా పత్రాలను అందజేసినట్లు ఎంపిడిఒ ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచపల్లి గ్రామంలో పది మంది, చిట్లూరులో నలుగురు, గువ్వలచెరువులో ఒకరు చొ ప్పున రాజీనామా చేసినట్టు ఆయన తెలిపారు. ఆర్థిక పరి స్థితుల వలన అనారోగ్యాల వలన రాజీనామా చేసినట్లు తెలిపారు.

కేంద్ర బలగాల కవాతు

ముద్దనూరు: మండలంలోని రాజుల గురువాయపల్లె, ఉప్పలూరు, వేల్పుచెర్ల, ముద్దనూరు, యామవరం, చింతకుంట గ్రామాల్లో మంగళవారం సిఐ దస్తగిరి ఆధ్వర్యంలో ఎస్ఐ మైనుద్దీన్ కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసు కోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తా మని, ఓటర్లు నిర్భయంగా తమ ఓటు వేసు కోవచ్చన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుం టా మని చెప్పారు. ప్రజలు సహకరించాలని కోరారు.

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

కార్యక్రమంలో బీరం పాఠశాల యాజమాన్యం

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని కొత్త నెల్లూరు సమీపంలోని బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాలలో కిండర్ గార్టెన్ విద్యార్థులకు మంగళవారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల కరెస్పాండెంట్ సుబ్బారెడ్డి, చైర్‌పర్సన్ సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, ముఖ్య అతిథిగా గ్రూప్-1 ఆఫీసర్ బీరం శ్రీకాంత్‌రెడ్డి విచ్చేశారు. చిన్నారుల కేరింతలు, సందడితో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్వేత మాట్లాడారు. చిన్నారులు వివిధ రకాల వేషధారణలు, నృత్య ప్రదర్శనలు, ప్రసంగాలతో అందరినీ అలరించారు. యాజమాన్యం చేతుల మీదగా చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే బంగారు పతకాలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు పిచ్చపాటిపల్లెలో సీతారాముల కల్యాణోత్సవం

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలో పిచ్చపాటిపల్లెలో శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం సీతారాములోరి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. గ్రామోత్సవం నిర్వహించడంతోపాటు అన్న ప్రసాద వితరణ ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని కోదండరామ స్వామి విగ్రహం ఏక శిలా విగ్రహం అని, ఈ విగ్రహంలో సీతా, రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్న, ఆంజనేయస్వామి ప్రతిమ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

ఆరోగ్య సురక్ష శిబిరంలో 359 మందికి సేవలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మండల రూరల్ పరిధిలోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గోపవరం నాలుగవ సచివాలయం లింగారెడ్డి కొట్టాలు శ్రీనివాసపురంలోని స్కాలర్ స్కూల్ ఆవరణంలో డాక్టర్ హనీఫ్ బాబా ఆధ్వర్యంలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ హిమ బిందు, డాక్టర్ సుధీశ, ఆస్ట్రమాలజిస్ట్ శ్రీతేజ 359 మందికి ఆరోగ్య సేవలు అందించారు. కార్యక్రమంను డిపిఎంఒ డాక్టర్ శశిభూషన్‌రెడ్డి పర్యవేక్షించారు. వైద్యులు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిహెచ్ఒ కృష్ణమ్మ, సూపెర్వైజర్స్ బివ వర ప్రసాద్, చంద్రకళ, పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, నెపోలియన్ జాషువ, ఫార్మసీ ఆఫీసర్ శ్రీధర్, ఆరోగ్య మిత్ర సుబ్బలక్ష్మి, సిహెచ్‌ఒలు నిర్మల, దివ్య, గౌతమి, నాగలత, అంజలి, నీనా ప్రణీత, హెల్త్ అసిస్టెంట్లు శ్రీను, లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్, ఆరోగ్య కార్యకర్తలు మేరీ, మాణిక్యమ్మ, డివిఒ ప్రసన్న అరుణ, హర్షిత, మహిళా పోలీస్ ఆదిలక్ష్మి, ఆశా కార్యకర్తలు కళావతి, అనసూయ, లక్ష్మి, బిందు, జ్యోతి, వెంకటసుబ్బమ్మ, బాలనాగమ్మ పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా వీధి దీపాలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణ పరిధిలోని ప్రధాన రహదారుల్లో వీధి దీపాలు అలంకార ప్రాయంగా ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు. పులివెందుల మున్సిపాలిటీలోని అధికారులు ఇంటి వద్దకు వచ్చి అనేక రకాల పన్నులు కట్టించుకుంటున్నారని, కానీ ప్రజల కోసం అవసరమైన పనులను చేయడం లేదని ప్రజలు ఆగ్రహిస్తున్నారు. పట్టణంలోని వీధి దీపాలు పార్నపల్లి బైపాస్ నుండి రాణితోపు వరకు ఒక వీధి దీపం కూడా వెలగడం లేదు. కె.వెలమవారిపల్లెలోని ప్రధాన రహదారిలో కూడా వెలగడం లేదు. తెల్లవారు జామున వాకింగ్ పోయే మహిళలు,

వృద్ధులు, యువకులు వీధి దీపాలు వెలగకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఎవరికివారు తమ సెల్‌ఫోన్‌లోని లైట్ వేసుకొని వాకింగ్ చేసుకుంటున్నారు. వాకింగ్ సమయంలో ఏదైన వాహనం వస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున సెల్ టార్చ్‌లైట్ వేసుకుంటున్నామని వారు తెలిపారు. వీధి దీపాలు వెలిగేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలనిపట్టణ ప్రజలు కోరుతున్నారు. వాకింగ్ చేసే వారు చీకట్లో ఎక్కడ విషపురుగులు ఉంటాయోనని హడలిపోతున్నారు. పట్టణంలోని వీధిదీపాలు చాలా రోజుల నుంచి అలంకార ప్రాయంగానే ఉన్నాయని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

ప్రజాశక్తి - చాపాడు

గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా వెంటనే పరిష్కరించాలని ఎంపిపి టి లక్షుమయ్య సూచించారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మైలవరం నుంచి పెన్నా నదికి నీటిని విడుదల చేయడం వల్ల పెన్నా తీరంలోని గ్రామాలకు తాగునీటి సమస్య లేదన్నారు. కుందూ, కెసి కెనాల్ పరిధిలోని గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందన్నారు. ముందుజాగ్రత్తతో చేతిపంపులన్నింటికి మరమ్మతులు చేయించామన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదు అందగానే చర్యలు చేపట్టాలని ఎంపిడిఒ మహబూబ్ బీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ భరత్‌కుమార్‌రెడ్డికి ఎంపిపి సూచించారు. ఎఇ భరత్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను దృష్టిలో ఉంచుకొని రాజకీయ పార్టీల నాయకులు నూతన బోర్లు వేయడం, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టడం చేయకూడదన్నారు. సమస్య ఉన్న గ్రామాల్లో ప్రభుత్వ నిధులతో సమస్య

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి టి.లక్షుమయ్య

పరిష్కరిస్తామన్నారు. చాలావరకు భూగర్భ జలాలు అడుగంటి పోయాయన్నారు. గ్రామపంచాయతీ బోర్లకు నీరు తగ్గిన ప్రాంతాల్లో సమీపంలోని రైతుల బోర్లను రోజుకు రూ.275కు చెల్లించి నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ భూషణం, ఉప మండల అధ్యక్షులు శుభకరుణమ్మ, మండలస్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతురాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం : తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రైతు రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోడీ, జగన్ ప్రభుత్వాలు తెచ్చిన రైతు వ్యతిరేక విధానాల వల్ల రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించమని అడిగినందులకు రైతుల మీద మోడీ ప్రభుత్వం కాల్పులు జరిపించడం దుర్మార్గమన్నారు. జగన్ పాలనలో పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ సకాలంలో అందడం లేదన్నారు. సున్నా వడ్డీ పథకానికి సున్నం పెట్టి, పావలా వడ్డీ పథకానికి పాడె కట్టిందని వివరించారు. డ్రిప్ ఇరిగేషన్ మూలన పడిందని తెలిపారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.2 లక్షల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తుందని తెలిపారు.

పెట్టుబడి మీద 50 శాతం లాభంతో కనీస మద్దతు ధర ప్రకటించి చట్ట బద్ధత కల్పిస్తుందని తెలిపారు. పంట నష్టపోయిన 30 రోజుల లోపు రైతుల ఖాతాల్లో పంటల బీమా డబ్బు వేస్తుందని చెప్పారు. రైతులకు అను కూలంగా ఎగుమతి-దిగుమతి విధానాన్ని రూపొందిస్తోందని వివరించారు. అనంతరం కందుకూరి వీరేశలింగం పంతులు 176వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి తులసిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మిడుతూరులో ఎమ్మెల్యే ప్రచారం

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలంలోని మిడుతూరు గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలందరూ వైసిపికే పట్టం కట్టాలని ఆయన కోరారు. వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపి ణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఇరగంరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి, మండలం పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మున్వర్ హుస్సేన్, అగ్రహారం సహకార సంఘం అధ్యక్షులు రాఘవరెడ్డి, మండలం కన్వీనర్ మురళీమోహన్ రెడ్డి, అంబటి శివారెడ్డి పాల్గొన్నారు.

ఆర్‌టిడి కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థుల 2021-2024 డిగ్రీ బ్యాచ్ ఫేర్వెల్ డే వేడుకలు రాయల్ కౌంట్ రీసార్ట్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ముఖ్యఅతిథులు

అతిథిగా ట్రిపుల్ ఐటీ ఇడుపులపాయ ప్రొఫెసర్ సి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు పోటీ పరీక్షల అవగాహనను పెంపొందించుకోవాలని, అందుకు తగినట్లుగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఉన్నతమైన స్థానం లో ఉంటారన్నారు. అందుకు గ్రాడ్యుయేషన్ స్థాయి ప్రధానమని తెలిపారు. జీవనజ్యోతి విద్యాసంస్థల డైరెక్టర్ గురుదేవ రామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తల్లిదండ్రుల పట్ల బాధ్యత కలిగి ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ టి.చంద్రశేఖర్ రెడ్డి, కరస్పాండెంట్ ఎల్ తరుణ్‌ఇంద్రశేఖర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎస్.వెంకటేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్ అమర్నాథ్‌రెడ్డి, సుబ్బరాయుడు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వరదరాజులరెడ్డి

బిసిలే టిడిపికి వెన్నెముక

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాష్ట్రంలో బిసిలే టిడిపికి వెన్నెముక అని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. స్థానిక బ్రహ్మంగారి మఠం దగ్గర మంగళవారం నిర్వహించిన జయహో బిసి కార్యక్రమంలో నంద్యాల వరదరాజులరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరద మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా భూపేష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. వైసిపి ప్రభుత్వం బిసిలను అన్నివిధాలా మోసగించిందని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు చౌడం వెంకటకొండయ్య, వద్ది బాలుడు, బోగా వీరయ్య, గంజికుంట కృష్ణవేణి, ఆంజనేయులు, శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ, నాయకులు సుంకర వేణుగోపాల్, నల్లబోతుల నాగరాజు, చల్లా రాజగోపాల్ యాదవ్, బొర్రా రామాంజనేయులు, తాటి శ్రీనివాసులు, సోమాబాలయ్య, బోగా బాలవీరయ్య, చంగా సిద్దయ్య, సిరివేరి వెంకటసుబ్బయ్య, జిసి పుల్లయ్య, శ్రీనివాసాచారి, జనసేన నాయకులు షేక్ జిలాని, బిజెపి నాయకురాలు బోగా శివకల్యాణి, బిసి నాయకులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పులివెందుల నియోజకవర్గ ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి బీటెక్ రవి సోదరులు మారెడ్డి జయభరత్‌రెడ్డి, మారెడ్డి జోగిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కోరగుంటపల్లె, బొజ్జయిపల్లె గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి, రామనాథరెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు

పులివెందుల రూరల్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని జయమ్మ కాలనీ, చిన్న కొండారెడ్డి కాలనీ, వాసవి కాలనీ, గాయత్రి కాలనీ, అహోబిలపురం, ఇందిరానగర్ కాలనీల్లో మంగళవారం ఎన్‌డిఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బిటెక్ రవి) కుమారుడు మారెడ్డి రావ్ రెడ్డి, మారెడ్డి సాహితీ రెడ్డి, మారెడ్డి మేఘనరెడ్డి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో పులివెందుల ఎమ్మెల్యేగా మారెడ్డి రవీంద్రారెడ్డిని, కడప ఎంపీ అభ్యర్థిగా భూపేష్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో పులివెందుల మున్సిపాలిటీ టిడిపి నాయకులు, ఎన్‌డిఎ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలిసెట్ మెటీరియల్ వితరణ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

జనవిజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత పాలిసెట్ కోచింగ్ విద్యార్థులకు ఫిజికల్ సైన్స్, మ్యాథ్‌మ్యాటిక్స్ మెటీరియల్‌ను మంగళవారం వితరణ చేశారు. పివిఆర్ ఇన్స్టిట్యూట్ రమణ వితరణ చేశారు. జెవివి జిల్లా గౌరవ సలహాదారులు గోపీనాథ్‌రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్స్ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలసుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలో బాగాచదివితే ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి వెళ్లవచ్చన్నారు. కార్యక్రమంలో జెవివి నాయకులు తవ్వా సురేష్, రాజశేఖర్, దేవమణి, సునీత, ప్రియాంక, కిరణ్, రాజేంద్ర, విశ్వనాధ్, హని, మహీధర్, పవన్‌సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

మెటీరియల్‌తో విద్యార్థులు

రాజీవ్‌నగర్ కాలనీలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

అగ్ని ప్రమాదాలపై జాగ్రత్తగా ఉండాలి

ప్రజాశక్తి - వేంపల్లె

అగ్ని ప్రమాదాలపై ప్రజలు జాగ్రతగా ఉండాలని అగ్ని మాపక కేంద్రం ఇన్‌ఛార్జి అధికారి కృష్ణమూర్తి సూచించారు. అగ్ని మాపక జాతీయ వారోత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని ప్రజలకు అగ్ని ప్రమాదాలు జరిగే సమయంలో జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

పులివెందుల టౌన్ : స్థానిక అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని ఎలెసి ఇన్‌ఛార్జి ఎల్ రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు సీయోను పురం వీధిలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ వల్ల మంటలు చెలరేగితే ఏ విధంగా ప్రమాదాన్ని నివారించాలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఇళ్లల్లో కానీ పంట పొలాల్లో కానీ అగ్ని ప్రమాదాలు జరిగితే వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారాన్నివ్వాలన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : అగ్నిప్రమాదాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి రఘునాథ్ తెలిపారు. మంగళవారం అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మూడవ రోజు రాజుపాలెం మండలం కొర్రపాడు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో విద్యార్థులకు పోర్టబుల్ అగ్నిమాపక పరికరాలైన వాటర్ టైప్, డ్రై కెమికల్ పౌడర్, ఫోం, కార్బన్ డై ఆక్సైడ్ పరికరాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్త కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, అగ్నిమాపక సీనియర్ లీడింగ్ ఫైర్‌మెన్ సాంబశివారెడ్డి, ఫైర్ మెన్‌లు నాగేంద్రరెడ్డి, కరీముల్ల, రవికుమార్, హోం గార్డ్ సంజీవరాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

హెల్త్ అసిస్టెంట్లను రెగ్యులరైజ్ చేయడం సంతోషకరం

- జిల్లా వైద్యాధికారి నాగరాజు

ప్రజాశక్తి - చాపాడు

వైద్య ఆరోగ్య శాఖలో ఎన్నో సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న 144 మంది హెల్త్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేయడం సంతోషకరమని జిల్లా వైద్యాధికారి నాగరాజు తెలిపారు. మంగళవారం స్థానిక పిహెచ్‌సీలో పర్మినెంట్ అయిన హెల్త్ అసిస్టెంట్లు భాస్కర్, రమేష్, నారాయణరెడ్డి జిల్లా వైద్యాధికారిని ఘనంగా సన్మానించారు. హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ మాట్లాడుతూ 21 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు సాగించామని గుర్తు చేశారు. ప్రస్తుతం రెగ్యులరైజ్ కావడానికి గత పోరాటాలే కారణమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఒ మల్లేష్, వైద్యులు డాక్టర్ రాజేష్ కుమార్, కావ్య మాధురి, ఓబులేష్, శ్రీవాణి, జోత్స్న, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, సిహెచ్ఒ మహదేవ యాదవ్, ఆరోగ్య విస్తరణాధికారి రాఘవయ్య, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా వైద్యాధికారి నాగరాజును సన్మానిస్తున్న హెల్త్ అసిస్టెంట్లు

ఘణనీయంగా తగ్గిన వేరుశనగ సాగు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులతో వేరుశనగ సాగు ఘణనీయంగా తగ్గింది. రైతులు గతంలో వేసవిలో అధికంగా వేరుశనగ సాగు చేసేవారు. మండల వ్యాప్తంగా వేసవిలో 1000 హెక్టార్లలో వేరుశనగ పం టను సాగు చేసేవారు. ముఖ్యంగా వెదురూరు, రాజుపాలెం, నరహరి పురం, కుచ్చుపాప, అయ్యవారిపల్లె, రాజువారిపేట, అనంతపురం తదితర గ్రామాల్లో రైతులు వేరుశనగ పంటను సాగు చేసేవారు. ఈ ఏడాది వంద ఎకరాలలోపే సాగైంది. సాగు చేసిన కొద్ది మొత్తం వేరుశనగ పంట కూడా నీరు లేక ఎండు ముఖం పడుతోంది. సాధారణంగా ఎకరాకు 35 బస్తాల నుంచి 40 బస్తాల వరకు దిగుబడి వస్తుంది. అయితే ఈ ఏడాది తెగుళ్ల బెడద, సాగు నీరు సరిగా లేక దిగుబడి తగ్గినట్లు తెలుస్తోంది. ఈ వేసవిలో సాధారణంగా రైతులు వేరుశనగతోపాటు నువ్వు, పెసర, మినుము వంటి పంటలు సాగు చేసేవారు. ఈ ఏడాది అన్ని రకాల పంటల సాగు తగ్గుముఖం పట్టింది. బోరు బావులు అందుబాటులో ఉన్న రైతులు కూడా పంటల సాగుకు దూరంగా ఉంటున్నారు. అక్కడక్కడ సాగుచేసిన వరి పంట కూడా నీరు సరిగా లేక ఎండుతోంది.

సోమాపురం వద్ద సాగులో ఉన్న వేరుశనగ పంట

పులివెందులకు చేరిన ఎంపీ అభ్యర్థుల ఇవిఎంలు

స్ట్రాంగ్ రూంలో ఇవిఎంలను భద్రపరుస్తున్న అధికారులు, నాయకులు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల నియోజకవర్గానికి సంబంధించిన లోక్‌సభ అభ్యర్థుల ఇవిఎంలు సోమవారం రాత్రి పులివెందుల పట్టణానికి చేరాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జెఎన్‌టియు కళాశాలలో భద్రపరిచారు. రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, వివిధ పార్టీల రాజకీయ నాయకుల సమక్షంలో ఇవిఎంలను స్ట్రాంగ్ రూంలో ఉంటారు. అందరి సమక్షంలో సీల్ వేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించిన లోక్‌సభ అభ్యర్థుల ఇవిఎంలు మాత్రమే వచ్చాయని తెలిపారు. ఇవిఎం మిషన్లు 361, ఇవి ప్యాడ్లు 391 వచ్చాయన్నారు. మరో రెండు రోజుల్లో పులివెందుల అసెంబ్లీకి సంబంధించిన ఇవిఎంలు, ఇవి ప్యాడ్‌లు వస్తాయన్నారు. వాటిని కూడా అందరి సమక్షంలో భద్రపరుస్తామని పేర్కొన్నారు. మరో 10 రోజుల్లో ఇవిఎంలను అందరి సమక్షంలో పరీక్షిస్తామన్నారు. కార్యక్రమంలో పులివెందుల తహశీల్దార్ రమేష్‌బాబు, ఎస్ఐ అరుణ్ రెడ్డి , వివిధ పార్టీల నాయకులు, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం జగన్‌తోనే మరింత రాష్ట్రాభివృద్ధి

ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

రాష్ట్రం మరింత అభివృద్ధి కావాలంటే సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని పాత శ్రీరాములు రోడ్డు, ఎస్.వి కాలనీ, తదితర ప్రాంతాల్లో నిర్వహిం చిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యాడ్ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జెసిఎస్ ఇన్‌ఛార్జిలు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, 23 వార్డ్ కౌన్సిలర్ కోడి రమణ ఆధ్వర్యంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ మనోహర్‌రెడ్డికి గజమాల వేశారు. పార్లమెంటుకు, అసెంబ్లీకి రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, ఎంపీ అవినాష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను వార్డు ప్రజలకు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్ ఖాదర్, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, సోపాల వీర, సిద్దయ్య, మురళి, సుధాకర్ రెడ్డి, వీరయ్య, వైసిపి నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

చక్రాయపేట : మండలంలోని కడప–అనంతపురం సరిహద్దులో ఉన్న కల్లూరు పల్లి గ్రామంలో మండల ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డి, మండల నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. సిద్ధవాండ్లపల్లి, పాతూరు, కొత్తూరు, కాట్లగంట్లవారి పల్లెలో ఇంటింటా ప్రచారం చేశారు. ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, కడప పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ ఓటు వేసి వేయించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్‌కుమార్ రెడ్డి, జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి, ఎంపిపీ మాధవి బాలకృష్ణ, జేసిఎస్ దోమల రామాంజనేయరెడ్డి, సమన్వకర్త ఓబుల్‌రెడ్డి, మారెళ్ళ మడక సింగల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సభాపతి నాయుడు, ఎంపిటీసీ గఫూర్, సర్పంచ్ పురుషోత్తం నాయక్, శంకర్ నాయక్, నాయుడు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వేంపల్లె :వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పులివెందుల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని సిఎం జగన్ బామ్మర్ది డాక్టర్ దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని అలవలపాడు, రామిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీలో దినేష్‌రెడ్డి, వైసిపి నేత సతీష్‌కుమార్‌రెడ్డి, జడ్‌పిటిసి రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, సర్పంచు రాచినేని శ్రీనివాసులు, ఎంపిపి లక్ష్మి గాయత్రి, స్థానిక నాయకులు ప్రతి ఇంటికి తిరిగారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, వైఎస్ అవినాష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా దినేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి గెలుపు ఖాయమన్నారు. జగన్ ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులాంటివన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సర్పంచు లక్ష్మమ్మ, మండల ఉపాధ్యక్షురాలు గజ్జల రవణమ్మ, అయ్యవారిపల్లె ఉప సర్పంచు బయపురెడ్డి, మైనార్టీ ప్రధాన కార్యదర్శి నిసార్ బాషా, బిఎస్ షెక్షావలి, వెంకటేశ్వరరెడ్డి, కాణిపాకం దేవస్థానం డైరెక్టర్ కొండయ్య, బిసి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వడ్డారపు గంగాధర్, కటిక చంద్రశేఖర్, భారతి, మాజీ సర్పంచు ప్రసాద్ రెడ్డి, రామగంగిరెడ్డి, కృష్ణయ్య, హకీం, యూనీస్, సింగపూర్ సుబ్బారెడ్డి, హేమాద్రి, పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

అలవలపాడులో ప్రచారం చేస్తున్న డాక్టర్ దినేష్‌రెడ్డి

జై భారత్ నేషనల్ పార్టీ కడప ఎంపీ అభ్యర్థిగా పెర్నపాటి ఓబన్న

ప్రజాశక్తి - మైదుకూరు

జై భారత్ నేషనల్ పార్టీ కడప పార్లమెంటు అభ్యర్థిగా మైదుకూరుకు చెందిన పెర్నపాటి ఓబన్నకు అవకాశం దక్కింది. ఆ మేరకు పెర్నపాటి ఓబన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీ నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ప్రస్తుతం ఉన్న రాజకీయ నాయకులపై విరక్తి చెందారని, కొత్తవారిని కోరుకుం టున్నారని పేర్కొన్నారు. కడప పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికలలో విజయం కోసం కషి చేస్తానని తెలిపారు. తనకు ఎంపీ అభ్యర్థిగా అవకాశం వచ్చేందుకు కృషి చేసిన జై భారత్ పార్టీ నాయ కుడు ఆకుల జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

టిడిపిలో 40 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని చిన్నదుద్యాల గ్రామంలో మంగళవారం ఎన్డీఏ కూటమి టిడిపి ఎంపీ అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి సమక్షంలో గ్రామానికి చెందిన 40 కుటుంబాలు టిడిపిలో చేరాయి. వీరికి భూపేష్ రెడ్డి టిడిపి కండువా కప్పి వారిని ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వెంకటేశ్వర రెడ్డి, వెంకట్ రెడ్డి, జయరామరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శివారెడ్డి, లెక్కల శ్రీనివాసులురెడ్డి, బాలయ్య, రామాంజనేయులు రెడ్డి, బాబు, వెంకట శివారెడ్డి, లక్ష్మి నారాయణరెడ్డి, సుబ్బ రాయుడు, లక్ష్మి రెడ్డి, నవీన్, లక్ష్మీదేవి, గంగాదేవి, వరదమ్మ, విజయలక్ష్మి కుటుంబాలున్నాయి. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రంగారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌పై దాడి చేసి నాటకాలనడం సిగ్గుచేటు

ప్రజాశక్తి - ఖాజీపేట

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డిపై రాయితో దాడి చేయించింది కాక నాటకాలని చంద్రబాబు మాట్లాడడం సిగ్గుచేటని వైసిపి నేత, ఎపిఎస్ ఆర్‌టిసి మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. దుంపలగట్టులోని ఆయన స్వగృహంలో మంగళవారం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ.. డ్రామా అంటున్న వారు రాళ్లతో కొట్టించుకోగలరా.. కత్తితో పొడిపించుకోగలరా అని ప్రశ్నించారు. విలేక రుల కెసి కెనాల్ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, రెడ్యం నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

బాబు వస్తే వృద్ధులకు పింఛన్ రూ.4 వేలు

ప్రజాశక్తి - వేంపల్లె

చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే వృద్ధులకు రూ.4 వేలు, విభిన్నప్రతిభావంతులకు రూ.6 వేలు పింఛన్ ఇస్తారని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కుమ్మరాంపల్లె గ్రామంలో వారు స్థానిక టిడిపి నేతలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డిని, ఎంపీగా భూపేష్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నేతలు చెప్పలి రెడ్డయ్య, నడిపి ఓబులు, బాల నరసింహులు, రామ్మోహన్, మబ్బు గోపాల్, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, తెలంగాణవలి, మహమ్మద్ ఇనాయతుల్లా, జయచంద్రారెడ్డి, డివి సుబ్బారెడ్డి, రెడ్డి కిషోర్, వేమకుమార్, జబిబుల్లా, డక్కా రమేష్, పీరా సాహెబ్, ఫయాజ్ (యంగ్ బాయ్), గోగుల మల్లికార్జున, వీరబద్ర, అల్లాబకష్, పోతిరెడ్డి శివ, బిజెపి, జనసేన, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సూచనలు ఇస్తున్న డిఇఒ శివ ప్రకాష్‌రెడ్డి

పరీక్ష కేంద్రంలో డిఇఒ తనిఖీ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్
మండలంలోని దిగువ బసినాయుడుగారిపల్లెలోని ఎంపి పాఠశాలలో జరుగుతున్న స్లాస్ పరీక్షలను మంగళవారం డిఇఒ శివప్రకాష్‌రెడ్డి తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజన పథకం, జగనన్న గోరుముద్ద నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఎంఇఒ కార్యాలయంలో సిబ్బందితో సమావేశమై పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ రఘునాథరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

వైయస్సార్ కడపజిల్లా, జమ్మలమడుగు మండలం, పట్టణంలోని మెయిన్‌బజారుకు చెందిన చింత కుంట చాన్ ప్యారి, భర్త చింతకుంట మహమ్మద్ ఆలీకి చెందిన **W9367721** నెంబరు గల పాస్‌పోర్ట్ పోయినది. కడప నుంచి జమ్మలమడుగుకు బైక్‌లో వస్తూ ఉండగా దారిలో పోగొట్టుకున్నారు. దొరికినచో కింది అడ్రస్‌కు తెలుపగలరు. చింతకుంట చాన్ ప్యారి, భర్త చింతకుంట మహమ్మద్ ఆలీ, డోర్ నెంబర్. 11/62-B మెయిన్ బజార్, జమ్మలమడుగు టౌన్, జమ్మలమడుగు మండలం, వైయస్సార్ కడప జిల్లా.

వేలం ప్రకటన

వై.యస్.ఆర్ జిల్లా, ప్రొద్దుటూరు మండలం, ప్రొద్దుటూరు టౌన్‌లో వున్న శ్రీకృష్ణ గీతాశ్రమము లకు సంబంధించి **4/664, 4/664-up, 4/666, 4/667, 4/668, 4/671, 4/673-up, 4/674, 4/676, 4/677, 4/678, 4/679-up, 4/685, 4/685-up, 4/672-D-up-1, 4/668-up, 4/679, 4/684, 4/700, 4/673** అనే డోర్‌నెంబర్లు గల ఇండ్లు/ రూములు/ బిల్డింగ్‌లను బాడుగకు ఇవ్వడానికి గాను 30/04/2024 మంగళవారం మధ్యాహ్నం 3గంIIనుండి శ్రీకృష్ణ గీతాశ్రమం నందు బహిరంగ వేలము నిర్వహించబడును. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనాలని కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

సి.శంకర్ బాలాజీ
కార్యనిర్వహణాధికారి
శ్రీకృష్ణ గీతాశ్రమం

IN THE COURT OF THE HON'BLE IIIRD ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KADAPA
O.S.No. 97/2024

1. Shaik Ameer Basha, S/o S.Pakeer Sab, aged about 58 years,
2. Smt.Shaik Karimunnisa, W/o S.Ameere Basha, aged 50 years,

Both are muslims, residing at Door No:8/1337-3, Agadi Street, Saipet, Kadapa City, YSR Kadapa District.

...Plaintiffs

Vs

2. Shaik Musthafa, S/o Late S.Dasthagiri, aged about 28 years, Muslim,
4. S.Mahaboob Chan, W/o Shamsheer, aged about 30 years, Muslim, both are residing at Door No.8/1437-2, Agadi Street, Saipeta, Kadapa City, YSR Kadapa District.

...Defendants No.2&4

NOTICE

Please take this notice that the above suit filed by the plaintiffs for pass eviction decree in favor of the plaintiff with a direction to evict the defendants from the suit schedule property and also to pay rent due amount to the plaintiffs against you and the case stands posted on 25-04-2024 for appearance of you before the Hon'ble court at 10.30 AM either by yourself or through your advocate failing which the matter will be decided in your absence.

SHAIK AMEEN PEERAN
Advocate for the Plaintiff

తాగునీటి సమస్యపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

- 'ఉపాధి' పనులు కల్పించాలి
- కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి - రాయచోటి
వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం విజయవాడ, ఎపి సెక్రటేరియట్‌లోని సిఎస్ విసి హాలు నుంచి తాగునీటి సరఫరా, ఎంజిఎన్ఆర్ఇజిఎస్, విద్యుత్ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో విసి ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని మినీ విసిహాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డ్వామా పీడీ మద్దిలేటి, ఆర్ డబ్ల్యుఎస్ఎస్ఇ సురేష్ కుమార్ హాజరయ్యారు. కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీటి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం 80 హ్యాబిటేషన్స్‌లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామని, వచ్చే మే, జూన్ మాసాలలో కూడా నీటి సరఫరా చేసేందుకు వెంటనే ప్రపోజల్ పంపాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా రామాపురం, గాలివీడు, రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, సంబేపల్లి, చిన్నమండెం, సుండుపల్లె, బి.కొత్తకోట, తంబళ్లపల్లె, 9 మండలాలలో తాగునీటి ఎద్దడిపై అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. గ్రామపంచాయతీలు, హ్యాబిటేషన్లు, మున్సిపాలిటీ పరిధిలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, రోజూ పర్యవేక్షణ చేయాలన్నారు.ఏప్రిల్, మే, జూన్‌లలో క్షేత్రస్థాయిలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు .జిల్లాలోని తాగునీటి పథకాలను పరిశీలించి ఎక్కడైనా మరమ్మతులు గుర్తై ఉంటే వెంటనే చేపట్టాలని, ఇందులో ముఖ్యంగా పైప్‌లైన్ల లీకేజీలు, బోర్ల మరమ్మతులు పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా నీటి సమస్య ఉన్నట్లయితే ఆర్డబ్ల్యుఎస్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9032430230 ఫోన్ చేసి నీటి సమస్య పరిష్కరించుకోవాలన్నారు. వేసవిలో విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలని ఎపిఎస్‌పిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించాలన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన జీవనోపాధి కల్పించే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. పనిచేసే ప్రాంతంలో కూలీలకు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం నీరు, షామియానా, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, వంటి అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు.

'ఫ్యూచర్‌మైండ్స్'లో ముందస్తు శ్రీరామనవమి వేడుకలు

IN THE COURT OF THE HON'BLE IIIrd ADDL.JUNIOR CIVIL JUDGE : KADAPA.
O.S.No. 453/2020

1. Chennuru Venkata Giri Babu
2. Ramakkagari Raja Reddy

...Plaintiffs

Vs

Yerragudipadu Ashirvadam, S/o. Annaiah, aged about 40 years, Agriculturist, R/at.D.No.C-20-013, Sabhapathi Raod, Kadapa City& District.

...Defendant

SUMMON TO THE DEFENDANT

Whereas the above plaintiffs filed the above case against defendant, for execution of register sale deed as per the agreement of sale to the land Ac.1.00 cents out of Ac.1.98 cents in Sy.No.57, Ac.1.20 cents in Sy.No.58/1 and Ac.2.00 cents in Sy.No.58/7. The above three land situated in Tholla Gangannapalli Village, Vallur Mandal, Kadapa District. And I.A.No.728/2020 in the above suit filed for injuction. The Hon'ble Court is hereby summoned and order notice to the respondent/defendant for appearance in the above Court by person or a Pleader on 30/04/2024 10.30 A.M. to answer the same, failing which the above case and injuction petitions will be disposed of exparte.

//By Order of the Court//

L.RAMA SANJEEVA REDDY
Advocate for Plaintiff, KADAPA.

IN THE COURT OF THE HON'BLE IIIRD ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KADAPA
I.A.No. 58/2024
O.S.No. 97/2024

1. Shaik Ameer Basha, S/o S.Pakeer Sab, aged about 58 years,
2. Smt.Shaik Karimunnisa, W/o S.Ameere Basha, aged 50 years,

Both are muslims, residing at Door No:8/1337-3, Agadi Street, Saipet, Kadapa City, YSR Kadapa District.

...Petitioners/Plaintiffs

Vs

2. Shaik Musthafa, S/o Late S.Dasthagiri, aged about 28 years, Muslim,
4. S.Mahaboob Chan, W/o Shamsheer, aged about 30 years, Muslim, both are residing at Door No.8/1437-2, Agadi Street, Saipeta, Kadapa City, YSR Kadapa District.

...Respondents/Defendants No.2&4

NOTICE

Please take this notice that the above suit filed by the Petitioners Praying the Hon'ble court to direct the respondents/ Defendants to deposit the arrears of monthly rent from February 2022 to January 2024 in to the Hon'ble court and the case stands posted on 25-04-2024 for appearance of you before the Hon'ble court at 10.30 AM either by yourself or through your advocate failing which the matter will be decided in your absence.

SHAIK AMEEN PEERAN
Advocate for the Petitoners/Plaintiffs

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్
పట్టణంలోని ఫ్యూచర్ మైండ్స్ పాఠశాలలో మంగళవారం ముందస్తు శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థు లకు వడపప్పు, పానకం అందించి పండుగ విశిష్టత గురించి తెలియజేశారు.

విద్యార్థులకు వడపప్పు, పానకం అందిస్తున్న నందకిషోర్

ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నందకిషోర్ మాట్లాడుతూ వసంత రుతువు చైత్ర శుద్ధ నవమి నాడు పునర్వసు నక్షత్రం, కర్కాటక లగ్నంలో సరిగ్గ అభివృద్ధి ముహూర్తంలో మధ్యాహ్నం 12 గంటలకు త్రేతాయుగం నందు శ్రీరాముడు జన్మించాడని, 14 సంవత్సరాలు అరణ్య వాసం, రావణ సంహారం అనంతరం శ్రీరాముడు సీతా సమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడయ్యాడని.. పట్టాభిషేకం కూడా చైత్ర శుద్ధ నవమి నాడే జరిగిందని తెలిపారు. అదే రోజున శ్రీ సీతారాముల కళ్యాణం కూడా జరిగినట్లు వివరించారు. ఆ పురాణ పురుషుడు శ్రీరాముడి పుట్టిన రోజును దేశ వ్యాప్తంగా పండుగ జరుపుకుంటారని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామాంజులు, ఉపాధ్యాయులు కాలేశా, శివశంకర్, భాగ్య, స్వాతి, ఉమామహేశ్వరి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజయ లక్ష్యంతో ముందుకెళదాం

ప్రజాశక్తి-పీలేరు : సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి విజయమే లక్ష్యంగా ముందుకెళదామని పీలేరు, కెవి పల్లి మండలాల ఎన్నికల బాధ్యులు పెద్దిరెడ్డి సుధీర్ కుమార్ రెడ్డి, జడ్‌పిటిసి ఏటి రత్నశేఖర్ రెడ్డి, సర్పంచ్ షేక్ జీనత్ షఫీ తెలిపారు. గడప గడపకు వైసిపి ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పీలేరు పట్టణంలోని అజంతా టాకీస్ రోడ్డు, లక్ష్మీపురం, బాలాజీ కాలనీ, ఎర్రరెడ్డి గుట్ట, ఆంజనేయ స్వామి గుడి వీధి తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి చేసిన కృషిని గుర్తించుకుని ఎమ్మెల్యే అభ్యర్థిగా, రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చింతల రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి వెంకటాచలపతి, మాజీ సర్పంచ్ హుమాయూన్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం చేపట్టిన వైసిపి నాయకులు

ఆధునిక సాహిత్య నిర్మాత 'కందుకూరి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్
ఆధునిక సాహిత్య నిర్మాత కందుకూరు వీరేశలింగం పంతులు అని తెలుగు భాష సంరక్షణ సమితి సహాయ కార్యదర్శి గంగనపల్లి వెంకటరమణ పేర్కొన్నారు. ప్రముఖ కవి, రచయిత, నాటక కర్త, నవలాకారుడు, కథా రచయిత, సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు 177వ జయంతి వేడుకలు స్థానిక జవుళీ బజారులోని సరస్వతీ విద్యా మందిరంలో మంగళవారం ఘనంగా జరిగాయి. తెలుగు భాషా సంరక్షణ సమితి జిల్లా సహాయ కార్యదర్శి గంగనపల్లి వెంకటరమణ, మండల అధ్యక్షులు బొట్టా రామ చంద్రయ్య నాయుడు, సమితి ఉపాధ్యక్షులు బివి నారాయణరాజు, సంస్థ ప్రతినిధులు హాజరై వీరేశలింగం వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కోడూరు గౌరీ, కృష్ణమూర్తి, దయాకర్, సుబ్రహ్మణ్యం, శ్రావణి, కళ్యాణి పాల్గొన్నారు.

సురభి వారసత్వ రక్షణకు కృషి

ప్రజాశక్తి-కడప అర్బన్
సవేరా నాటక సంస్థ ద్వారా సురభి సంస్థ వారసత్వ రక్షణ కోసం కృషి చేద్దామని సీనియర్ కళాకారులు, ప్రముఖ ఆడిటర్ లయన్ కె.ఖాసింఖాన్ అన్నారు. కందుకూరి వీరేశలింగం జయంతి, తెలుగు నాటకరంగ దినోత్సవ సందర్భంగా భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా చాప్టర్ కన్వీనర్ కె.చిన్నపరెడ్డి మంగళవారం స్థానిక గ్రాండ్ ఇన్ సమావేశ మందిరంలో రంగ స్థల కళాకారులకు సత్కారాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఖాసింఖాన్ మాట్లాడుతూ సవేరా సంస్థకు ఊపిరిలాంటి ఆళ్లూరి వెంకటయ్య కృషి ప్రశంసనీయమన్నారు. ఆయన పేరిట సవేరా సంస్థకు తాను రూ.1.16 లక్షల మూలనిధిని ఇస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని రంగస్థల కళాకారుల వివరాలతో సమగ్రమైన పుస్తకాన్ని తెచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పి.సుబ్బారెడ్డి, కె.చిన్నపరెడ్డి, భారవి, వెల్లాల వెంకటేశ్వరాచారి, రాఘవేంద్రవర్మ, కొండారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకొస్తే అందరికీ న్యాయం

ప్రజాశక్తి- పోరుమామిళ్ల
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అందరికీ న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.డి. విజయజ్యోతి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని బస్టాండ్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వంట గ్యాస్ రూ. 500కు, ఇందిరమ్మ పథకం కింద రూ. 5 లక్షలకు ఇల్లు కట్టిస్తామని చెప్పారు. ప్రతి మహిళకూ నెలకు రూ. 8333 ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు అన్వర్, సిపిఐ మండల కార్యదర్శి మస్తాన్, సిపిఎం నాయకులు వీరయ్య, కేశవ, బండి జకరయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

పోరుమామిళ్ల : వైసిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గజ్వేల్ నియోజకవర్గం అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొరపాటిపల్లెలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప ఎంపీ అవినాష్ రెడ్డిని, బద్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కొరపాటి పల్లె సర్పంచ్ కాశీ లక్ష్మి, మండల నాయకులు బాల గురివి రెడ్డి, వైసిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టో ప్రజలకు శ్రీరామరక్ష

ప్రజాశక్తి -కడప అర్బన్
తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టో పథకాలే ప్రజలకు శ్రీరామరక్ష అని కడప అసెంబ్లీ టిడిపి మాధవి పేర్కొన్నారు. నగరంలోని 45వ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో మంగళవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల లబ్ధిని వివరిస్తూ, ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను స్థానికులకు అందించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే నీటి కష్టాలు శాశ్వతంగా తీరుస్తామన్నారు.వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి, ప్రజలకు ఏమి చేసింది లేదని అన్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని వైసిపి సర్వనాశనం చేసిందని, ఇక రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి గా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రాంప్రసాద్, సరస్వతమ్మ, నారాయణ, నాయకులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్

కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు : ఎస్‌పి

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

శ్రీకోదండరాముని బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 22న నిర్వహించనున్న సీతారాముల వారి కల్యాణానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ అన్నారు. మంగళవారం బ్రహ్మోత్సవాల సందర్భంగా చేపట్టవలసిన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. సీతారాముల కల్యాణానికి పలువురు ప్రముఖులు రానున్న నేపథ్యంలో పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రించాలన్నారు. ఒంటిమిట్టలోని కోదండ రామాలయం, కల్యాణ వేదిక, తదితర ప్రాంతాల్లో చేపట్టాల్సిన భద్రతా చర్యలపై స్థానిక పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భద్రత పర్యవేక్షించేలా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్‌పి వెంకటరాముడు, కడప డిఎస్‌పి ఎం.డి.షరీఫ్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ జి.రాజు, ఒంటిమిట్ట సిఐ పురుషోత్తం రాజు, ఎస్.ఐ మధుసూదన్ రావు పాల్గొన్నారు.

నాటకం ఆహ్లాదకరమైంది

- ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి

ప్రజాశక్తి కడప అర్బన్

నాటకం అత్యంత రమ్యమైందని, ఆహ్లాద కరమైందని, సర్వజనామోదయోగ్యమైందని ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం మంగళవారం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో కందుకూరి వీరేశలింగం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటక రంగంలో తొలి నాటక కర్త, తొలి దర్శకుడు, తొలి ప్రదర్శకులు కందుకూరి జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు నాటకారంగ దినోత్సవంగా నిర్ణయించిందని, ఆయన నాటక రంగానికి చేసిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రముఖ నాటక రచయిత ప్రొద్దుటూరు నాగరాజు, రంగస్థల నటీమణి సింగంశెట్టి అరుణకుమారి, రంగస్థల కళాకారులు జీవకళ సత్యనారాయణ, వెంకటరమణను ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత నాగరాజు స్పందిస్తూ మొదటి నుంచి తమ కుటుంబంలో నాటక కళాకారులు ఉన్నారని, తాను నాటకాలు, సినిమాల్లో నటించానని పేర్కొన్నారు. 'చైతన్య రథం', 'ఎలక్షన్లు వస్తున్నాయి జాగ్రత్త', 'విప్లవం వర్ధిల్లాలి' అనే నాటకాలు రాశానన్నారు. అరుణ కుమారి మాట్లాడుతూ తాను 12 సంవత్సరాల వయస్సులోనే ద్రౌపది పాత్రను పోషించానని, పౌరాణిక నాటకాల్లో ఉన్న స్త్రీ పాత్రలన్నీ దాదాపుగా పోషించానని, గరుడ, నంది బహుమతులు అందుకున్నానని పేర్కొన్నారు సత్యనారాయణ స్పందిస్తూ ఉపాధ్యాయుడిగా ఉంటూ మయసభతో మొదలైన తన నటజీవితంలో చాలా పౌరాణిక పాత్రలు పోషించానని అన్నారు. వెంకటరమణ మాట్లాడుతూ నాటకాల్లో అనేక పాత్రలు పోషించానని, తనకు ఆంజనేయుని పాత్ర పేరు తెచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, కళాకారులు ప్రకాశం, మురళి, బాల ఓబయ్య, రామసుబ్బయ్య పాల్గొన్నారు.

సన్మానం పొందిన కళాకారులతో మూలే మల్లికార్జునరెడ్డి

విద్యార్థికి న్యాయం జరిగే వరకూ పోరాటం

ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అన్నమయ్య జిల్లా రాజంపేట అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం అనుమానాస్పదంగా మృతి చెందిన బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని రీను మహంక్‌కు సంపూర్ణ న్యాయం దక్కే వరకూ ఉద్యమిస్తామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. విద్యార్థి మృతికి నిరసనగా మంగళ వారం ఎస్‌ఎఫ్ఐ, పిడిఎస్‌యు, టిఎన్ ఎస్ఎఫ్, ఎబివిపి విద్యార్థి సంఘాల నాయకులు కడప-చెన్నై రహదారి నుంచి ర్యాలీగా వెళ్లి అన్నమాచార్య కళాశాల ఎదుట ఆందోళన చేపట్టారు. కళాశాల ప్రధాన గేట్లు మూసివేయడంతో విద్యార్థి సంఘాల నాయకులు అక్కడే బైఠాయించి యాజమాన్యం బయటకు రావాలని నినాదాలు చేయడంతో కళాశాల వైస్ చైర్మన్ చొప్పా యల్లారెడ్డి, ప్రిన్సిపల్, సిబ్బందితో కలిసి వచ్చి విద్యార్థి నాయకులతో మాట్లాడారు. మృతి చెందిన విద్యార్థిని కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, మృతి పట్ల సమగ్ర విచారణ చేపట్టి విద్యార్థినికి న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వాదోపవాదాలు జరుగుతుండగా విద్యార్థి సంఘాల నాయకుడిపై కళాశాల యాజమాన్యం చొక్కా పట్టుకొని లాగి దాడికి యత్నించడంతో ఒక్కసారిగా అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చివరకు గంగిరెడ్డి, పోలీసుల చొరవతో గొడవ సర్దుమనిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ మృతి చెందిన విద్యార్థినికి న్యాయం దక్కేవరకు పోరాడతామని, రెండురోజుల్లో న్యాయం చేయకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు అధ్యక్షులు పోలి శివకుమార్ పాల్గొన్నారు.

రాయచోటి: రాజంపేట అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న రేణుకకు న్యాయం చేయాలని పిడిఎస్‌యు నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మాసాపేట ప్రాంతంలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా రేణుక అనుమానాస్పదగా మృతి చెందిందన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు పట్టణ సహాయ కార్యదర్శులు చిన్నారెడ్డి, అంజి, పట్టణ ఉపాధ్యక్షులు శేషాద్రి, మహేష్‌రెడ్డి, పట్టణ నాయకులు ప్రసాద్,శివ, కేశవ పాల్గొన్నారు.

సిగ్గులొలికే.. సిరి రాములోరు

- **మోహినీ అవతారంలో మురిపించిన తేజోమూర్తి**
- **సూర్యచంద్రులపై దివ్య దర్శనం**

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వాల్మీకిక్షేత్రంలో వెయ్యేళ్లకుపైగా చరిత్ర కలిగిన శ్రీ పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు మంగళ వారం రాత్రి 8 గంటలకు పల్లకీలో మోహినీ అవతారంలో తేజోమూర్తిగా మురిపిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి శుద్ధి, తోమాలసేవ, పంచాంగ శ్రవణం, కొలువు, అర్చన అనంతరం ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనంపై, రాత్రి 6.30 గంటలకు చంద్రప్రభ వాహనంపై స్వామివారు తేజోమూర్తిగా తిరుమాఢవీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. సూర్య, చంద్ర ప్రభ వాహన విశిష్టతల గురించి ఆలయ అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ సకలలోకములకు కాలగతిలో పగలు రాత్రులను సృష్టించి పాపపుణ్యములను నివారింపజేసే అనంత శక్తి జ్యోతిస్వరూపడును నేనే అని భక్తులకు చాటి చెప్పుటమే సూర్య, చంద్రప్రభ వాహనసేవ విశిష్టత అని తెలి పారు. దేవదానవ సంగ్రామమునకు మూలహేతువైన అమృత మదన సందర్భాన్ని తెలియజేస్తూ దేవతలకు మాత్రమే అమృతాన్ని పంచుతూ సాధ్వికులకు మాత్రమే తన రక్షణ ఎల్లవేళలా ఉంటుందని, శ్రీ పట్టాభిరాముడి మోహినీ అవతార విశేషం అని తెలిపారు. సూర్యప్రభ వాహన సేవ అనంతరం 10 గంటలకు స్నపన తిరుమంజనం, సాయంత్రం ఊంజల మండపంలో శాస్త్రోక్తంగా ఊంజల్ సేవ నిర్వహించారు. రాత్రి 8.30 గంటలకు పల్లకీలో మోహినీ అవతారంలో శ్రీరామచంద్రుడు భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు పల్లకీ మోహినీ అవతారంలో ఊరేగుతున్న స్వామివారికి నేతి దీపాలతో తిరుమాఢవీధుల్లో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆలయ అధికారి క్రిష్ణమూర్తి, సిబ్బంది నాగరాజ, భక్తులు పాల్గొన్నారు.

సూర్యప్రభ వాహనంపై ఊరేగుతున్న శ్రీరాముడు

బ్రహ్మోత్సవాల్లో నేడు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం 8 గంటల నుంచి తిరుచ్చి ఉత్సవం, సాయంత్రం 5గంటలకు ఊంజల్‌సేవ, రాత్రి 8గంటల నుంచి గంటల 10 వరకు శ్రీ సీతారాముల కల్యాణోత్సవం, రాత్రి 11 గంటలకు గరుడవాహన సేవ నిర్వహించనున్నారు.

నామినేషన్ల ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయాలి

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో ఈనెల 18 నుంచి మొదలయ్యే నామినేషన్ల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం విజయవాడలోని రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా విసి నిర్వహించి నామినేషన్ ప్రారంభం నుంచి రాబోయే రోజులలో వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలు, నిర్వర్తించాల్సిన విధులపై సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి అధికారులతో మాట్లాడుతూ సి విజిల్ ఈ ఎస్ఎంఎస్ డిస్టిక్ గ్రీవెన్స్ కమిటీ ద్వారా సీజర్స్, రిలీజెస్ అంశాలలో ప్రగతిని ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘానికి నివేదిక సమర్పించాలన్నారు. నామినేషన్స్ ప్రక్రియను పటిష్టంగా నిర్వహించాలని, అందుకు సంబంధించి ఎప్పటికప్పుడు నిర్దేశిత నమూనాలో నివేదికలను సమర్పించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్, జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ లపై రోజువారి నివేదిక సమర్పించాలని, పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, ఎస్ఎస్టీ, ఎఫ్ఎస్‌టి టీమ్స్, మైక్రో అబ్జర్వర్ల, నియామకం, వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి టీమ్స్ రిజిస్టర్ మెయింటెనెన్స్ తదితర అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. విసిలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ రావు, వివిధ విభాగాల నోడల్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

సివిల్స్‌లో ధనుష్‌కు 480వ ర్యాంకు

ప్రజాశక్తి-కడప టౌన్

అఖిల భారత సర్వీసుల్లో నియామకాల కోసం యుపిఎస్‌పి నిర్వహించిన సివిల్స్-23 పరీల్లో కడప నగరంలోని నాగరాజుపేటకు చెందిన పూల ధనుష్ ఆల్ ఇండియా సివిల్ సర్వీస్‌లో 480వ ర్యాంక్ సాధించారు. పూల ధనుష్ తల్లి తండ్రులు పూల శ్రీనివాసులు, తల్లి నాగమణి, పెదనాన్న చలపతి బిసి వెల్ఫేర్ అధికారి. ధనుష్ తల్లి తండ్రులు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. తండ్రి ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్, తల్లి రైల్వేలో అకౌంట్స్ అడిట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. పూల ధనుష్ ఆల్ ఇండియా సివిల్ సర్వీస్‌లో 480 ర్యాంక్ సాధించినందుకు బంధువులు, సన్నిహితులు అభినందనలు తెలియజేశారు.

సుల్తానా ఆత్మహత్యపై న్యాయ విచారణ చేయాలి : ఎస్‌ఎఫ్ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగివేమన యూనివర్సిటీలో పీజీ ఎంఎస్సీ బయోటెక్నాలజీ చదువుతున్న సుల్తానా ఆత్మహత్యపై న్యాయవిచారణ చేయాలని ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్శిటీల కో-కన్వీనర్ ఎం.ఆర్. నాయక్ డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు మృత దేహాన్ని సందర్శించి విద్యార్థిని తల్లిదండ్రులను పరామర్శించారు. హాస్టల్ గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులుగా ఉమ్మడి జిల్లాలో రోజుకొక విద్యార్థిని ఆత్మహత్య చేసుకుని చనిపోతున్నా ప్రభుత్వం, జిల్లా యంత్రంగం పట్టించుకోవడం లేదన్నారు. యోగివేమన యూనివర్సిటీలో పీజీ విద్యార్థిని మృతి చెందడం బాధాకరమన్నారు. విద్యార్థిని మృతి పై ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయ విచారణ చెపట్టాలన్నారు. విద్యార్థిని కుంటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటూ రూ.25 లక్షల ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలన్నారు. ఆయన వెంట రాయలసీమ విద్యార్థి సమాఖ్య ఆర్ వి ఎస్ రాష్ట్ర కార్యదర్శి మల్లేల జగదీష్ ఉన్నారు.

విద్యార్థిని మృతిపై దిగ్భ్రాంతి

యోగి వేమన విశ్వవిద్యాలయం బయో టెక్నాలజీ విద్యార్థిని సుల్తానా మృతి పట్ల తోటి విద్యార్థులు, అధ్యాపకులు అధికారులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం మధ్యాహ్నం వరకు తరగతి గదిలో తోటి విద్యార్థులతో కలసి పాఠాలు విన్న సుల్తానా అంతలోనే హాస్టల్ వసతి గృహంలో బలన్మరణానికి పాల్పడిందని తెలిసిన వార్త అందర్నీ కలిసి చేసింది. విషయం తెలియగానే విశ్వవిద్యాలయ పీజీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రఘునాథరెడ్డి, రిజిస్టర్ ప్రొఫెసర్ వై.పి.వెంకటసుబ్బయ్య, సిఇ ప్రొఫెసర్ ఎన్.ఈశ్వరరెడ్డి, యూనివర్శిటీ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ నరేష్ కుమార్‌రెడ్డి హుటా హుటిన రిమ్స్‌కు తరలించారు. విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. హాస్టల్లో, తరగతి గదిలో అధ్యాపకులతో మాట్లాడారు. గతవారంలో పండుగ సెలవులు ఉండడంతో విద్యార్థిని సుల్తానా తన సొంత ఊరు అయిన కదిరికి వెల్లి సోమవారం యధావిధిగా తరగతులకు హాజరైనట్లు తోటి విద్యార్థులు తెలిపారు. అనంతరం రిజిస్ట్రార్, ప్రిన్సిపల్ విద్యాలయానికి చేరుకుని విద్యార్థులకు ధైర్యం చెప్పారు. హైదరాబాద్‌కు వెళ్లిన విసి చింతా సుధాకర్ విద్యార్థిని మృతిపై వివరాలను ఆరా తీశారు.